TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 92 | ఆదివారం 30-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## కెబిర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్

### నేడు ప్రారంభించనున్న జిహెచ్ఎంసి

హైదరాబాద్,నవంబరు 29
భాగ్యనగరంలో తొలిసారిగా ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్ అందుబాటులోకి రానుంది. ఆదివారం నుంచి జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద జీహెచ్ఎంసీ ప్రారంభించనుంది. ఇప్పటికే మల్టీ లెవెల్ పార్కింగ్‌కు ట్రయల్ రన్ పూర్తి చేసింది. నగరంలో ఇదే మొదటి ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్. ఉదయం, సాయంత్రం సమయంలో వాకింగ్‌కు వచ్చేవారితో పాటు చుట్టుపక్కల్లోని స్థానికులు వాహనాలను పార్కింగ్ చేసుకునే సదుపాయం కల్పించింది. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మల్టీలెవెల్ పార్కింగ్ వ్యవస్థను నిర్మించింది నవ నిర్మాణ్ అసోసియేట్స్. ఒకేసారి 72 కార్లు పార్కింగ్ చేసే సదుపాయం ఉంది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ మోడల్‌లో మల్టీ లెవెల్ పార్కింగ్‌ను నిర్వహించనుంది నవ నిర్మాణ అసోసియేట్. ముందగానే పార్కింగ్ బుక్ చేసుకునేందుకుగానూ నావిగేషన్, ఇతర సర్వీసుల కోసం ఒక మొబైల్ యాప్‌ను తీసుకురానుంది.

## ఢిల్లీ పేలుడు నిందుతులకు

### మరో పదిరోజుల జ్యుడిషియల్ కస్టడీ

**న్యూఢిల్లీ,నవంబరు 29:** ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితులైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథెర్, డాక్టర్ సహీన్ సయీద్, ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగాయ్‌లకు 10 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పాటియాలా హౌస్ కోర్టు శనివారంనాడు ఆదేశించింది. ఇంతకుముందు విధించిన 10 రోజుల కస్టడీ శనివారంతో ముగియడంతో ఈ నలుగురిని కోర్టు ముందు హాజరుపరిచారు. జమ్మూకశ్మీర్ పోలీసులు వెలుగులోకి తీసుకువచ్చిన 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్'కు సంబంధించి ఇంతవరకూ ఏడుగురికి పైగా అనుమానితులను అరెస్టు చేసారు. ఈ వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌కు నేరుగా ఢిల్లీ పేలుడుతో సంబంధం ఉందని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఆత్మాహుతి పేలుడుకు సంబంధించిన ఆధారాలతో వివిధ రాష్ట్రాల్లో సోదాలు జరుపుతున్నామని, దాడిలో ప్రమేయమున్న వారిని గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో దర్యాప్తు సాగిస్తున్నామని ఎన్ఐఏ తెలిపింది. కాగా, డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి అద్దెకు తీసుకున్న రెండు నివాసాలను కూడా ఢిల్లీ పోలీసులు తాజాగా గుర్తించారు. తప్పుడు సమాచారం ఇచ్చి ఆ ఇళ్లను చాలాకాలంగా గనయి వాడుకుంటున్నాడు.

# రేపట్నుంచి సీఎం పట్టణ బాట

## వారం రోజుల పాటు ప్రజల మధ్యనే..

- రోజుకో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- పంచాయతీ ఎన్నికల కోడ్‌తో ఇబ్బంది - లేకుండా పట్టణాల్లోనే కార్యక్రమాలు



**హైదరాబాద్, నవంబరు 29:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం (డిసెంబరు 1) నుంచి పట్టణ బాట పడుతున్నారు. ఏడో తేదీ వరకు ఏడు రోజుల పాటు కేవలం పట్టణ ప్రాంతాల్లో కొనసాగే ఈ పర్యటనలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. తొలిరోజు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో పర్యటిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరిగే ఈ పర్యటనలో పొదుపు సంఘాల మహిళలతో సమావేశం అవుతారు. రెండో తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపాలిటీలో పర్యటిస్తున్నారు. అక్కడ మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ భూమి పూజలో పాల్గొంటారు. అనంతరం విద్యార్థులు, పొదుపు మహిళలతో సమావేశం అవుతారు. మూడో తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లో పర్యటిస్తారు. అక్కడ రూ.44 కోట్లతో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణంతో పాటు రూ.491.17 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. నాలుగున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటిస్తారు. పట్టణ మౌలిక వసతుల కల్పనా నిధి నుంచి రూ.18.70 కోట్ల విలువజేసే అభివృద్ధి పనులు ప్రారంభిస్తారు. అయిదో తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట్ మున్సిపాలిటీలో పర్యటిస్తారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనానికి భూమి పూజతోపాటు సుమారు రూ.637 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆరో తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటిస్తారు. రూ.1,800 కోట్లతో చేపడుతున్న ఎద్దుల జలాశయం ప్రధాన కాలువ పనులతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. చివరగా సిద్దిపేటలో పర్యటిస్తారు. రూ.78 కోట్ల అంచనాలతో నిర్మించనున్న జిల్లా జైలు భవన నిర్మాణంతోపాటు రూ.300 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు.

**కోడ్ పరిధిలోకి రాకుండా యాత్ర షెడ్యూల్**

ఇప్పటికే రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పరిధిలోకి రాకుండా ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. కొన్ని పట్టణాల అభివృద్ధి పనులు పంచాయతీల పరిధిలోకి కూడా వస్తుండటంతో ఎన్నికల కోడ్ పరిధిలోకి వస్తాయని అనుమానం ఉన్నవాటన్నింటినీ ముఖ్యమంత్రి శంకుస్థాపనల షెడ్యూల్ నుంచి తొలగించారు. కేవలం పట్టణప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులకే భూమి పూజ చేసేలా పర్యటన ఖరారు చేశారు.

# రాష్ట్రంలో ప్రాంతీయ జోన్లు

- మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటు
- రాజధాని రైతులు జేఏసీగా ఏర్పడాలి
- సమస్యలపై చర్చలకు అదే మార్గం
- 2029లో గెలుపే లక్ష్యంగా క్యాడర్‌కు శిక్షణ
- పార్టీ నాయకులతో సీఎం చంద్రబాబు భేటీ



**అమరావతి, నవంబరు 29:** రాష్ట్రంలోని మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేయనున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. అభివృద్ధి ఏదో ఒక ప్రాంతానికే పరిమితం కావడం సరికాదని అభిప్రాయపడ్డారు. అందువల్లే ప్రాంతీయ జోన్లను తెస్తున్నామని వివరించారు. టీడీపీ కేంద్ర కార్యాలయానికి శనివారం మధ్యాహ్నం చంద్రబాబు వచ్చారు. ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం విలేకరులతో జరిపిన చిట్‌చాట్‌లో, పార్టీ నాయకులతో నిర్వహించిన భేటీలో పలు అంశాలపై చంద్రబాబు స్పందించారు. రాజధాని రైతులు తమ సమస్యలను విన్నవించుకునేందుకు ఒకే గొడుగు కిందకు రావాలని, అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ పేరిట జేఏసీగా ఏర్పడితే వారి సమస్యలపై సంప్రదింపులకు మార్గం తేలిక అవుతుందని సీఎం తెలిపారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు అంశాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లామని, ప్రధాని మోదీతో కూడా మాట్లాడి సానుకూల నిర్ణయం వచ్చేలా చూస్తామన్నారు. పనులపై కార్యాలయాలకు వచ్చే రాజధాని రైతులను సిబ్బంది డబ్బులు అడిగితే కఠిన చర్యలు ఉంటాయని, భూత్యాగం చేసిన రైతులతో గౌరవంగా మెలగాలని అధికారులందరినీ ఆదేశిస్తానని చెప్పారు.

# 1నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..

## రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ



న్యూఢిల్లీ,నవంబరు29 : పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్‌తో సహా ఢిల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కాగా, ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ జాబితా, అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి. దీనికి సంబంధించిన విపక్ష నేత రాహుల్ ఇప్పటికే ప్రకటన చేశారు.

# ఐదేళ్లలో ఒక్క డిఎస్సీ నిర్వహించని ఘనత

## వైకాపా అధినేత జగన్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి

భీమవరం,నవంబరు29 :
గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క రిక్రూట్‌మెంట్ కూడా జరగలేదని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ విమర్శించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై శ్రీనివాస్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భీమవరం ఎస్ఆర్కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వర్మ, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో దేశంలో ఒక్క డీఎస్సీని నిర్వహించని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వమేనని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పెద్ద ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. అనకాపల్లిలో నిర్మించబోయే ఆర్ఎస్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ద్వారా 90 వేల మంది నిరుద్యోగులకు త్వరలో ఉద్యోగాలు రానున్నాయని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

## - సిద్దిపేటలో హరీష్ రావు బైక్ ర్యాలీ - తెలంగాణ భవన్‌లో కెటిఆర్ నివాళి



**హైదరాబాద్,నవంబర్ 29:**
రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకు న్నారు. సిద్దిపేటలో అంబేద్కర్ విగ్రహానికి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోనూ దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. తెలం గాణ భవన్‌కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. ఈ సందర్భ ంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేప ట్టారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో మాధవరం కృష్ణారావు ఆధ్వ ర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ.. కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడ్డారని పేర్కొన్నారు.

తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డిలో అమరవీ రులకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్ లర్పించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికే ప్రాధాన్యం: కిషన్‌రెడ్డి



**హనుమకొండ, నవంబరు29**
బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. శనివారం హనుమకొండలో కిషన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కిషన్‌రెడ్డి. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని.. తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌లు కట్టడమే కేంద్రం బాధ్యత అని.. విమానాలు నడిపేది ప్రైవేటు కంపెనీలేనని తెలిపారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

- స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్ - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్,నవంబరు29:**
గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతు ందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరు కోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు.

# ఒకే కుటుంబంలో తీరని విషాదం

**అంతుచిక్కని వ్యాధితో ముగ్గురు బాలల మృతి**

**ఘటనతో అప్రమత్తం అయిన అధికార యంత్రాంగం**

**గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి పర్యవేక్షణ**

**లక్నో,నవంబర్29:** ఉత్తరప్రదేశ్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తీవ్ర జ్వరంతో బాధ పడుతూ గంటల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన ఆ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపింది. విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. నెబువా నౌరంగియా బ్లాక్‌లోని గులార్హియా తోలా గ్రామంలో వరుసగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. వారి మృతికి కారణాలు తెలియరాలేదు. పింటు గౌర్ అనే వ్యక్తి కుమార్తె మంజు(7) వారం క్రితం అనారోగ్యానికి గురైంది. స్థానిక వైద్యుడి వద్ద చికిత్స అందించి నప్పటికీ బాలిక కోలుకోలేదు. ఈ క్రమంలో మరో ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకే గౌర్‌కు చెందిన చిన్న కుమార్తె ఖుషి (3), కుమారుడు కృష్ణ (5) కూడా జ్వరంతో మృతి చెందారు. ముగ్గురు చిన్నారుల మృతి నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వీరి మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి.. గ్రామంలోని మిగిలిన పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. దర్యాప్తు అనంతరం పిల్లల మృతికి గల కారణాలు వెలువడ తాయన్నారు. ఆరోగ్యశాఖ బృందం ఇప్పటివరకు గ్రామంలో 57 మంది పిల్లలకు మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించినట్లు ఓ అధికారి తెలిపారు. అవసరమైన వారికి మందులు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి గల కారణాలను. నీటి నమూనాలను పరిశీలిస్తున్నారు. అలాగే ఆహార పదార్థాలపైనా ఆరా తీస్తున్నారు.

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత**

**ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి**

**మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన**

**మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు**

**కర్నూలు,నవంబర్ 29:** కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళుతుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప (60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

**ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్**

**హైదరాబాద్,నవంబర్29:** దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యమని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయని.. జై తెలంగాణ అని నినదిస్తున్నాయి.. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు.

# కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

**- కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ**

**- ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు - 2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి**



**బెంగళూరు,నవంబర్29:** కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించారు.అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్దరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లాడుకున్నట్టు సమాచారం. ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎవరు రాష్ట్రానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్టానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్దారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయంలో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యనించారు.

అయితే, అదే సమయంలో పార్టీ హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పుకొస్తున్నారు. దీంతో ఈ ఇప్పుడు ఈ అంశం మీద అందరి దృష్టీ పడింది. మరోవైపు, ఢిల్లీలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో స్ట్రాటజీ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఇరువురు నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం కర్నాటక రాజకీయాల్ని కొత్త మలుపు తిప్పవచ్చు. దీంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కెసి వేణుగోపాలు ఆదేశంతో తాము ఇద్దరం భేటీ అయ్యామని డిప్యూటి సిఎం డికె శివకుమార్ చెప్పారు. తాము 2028 ఎన్నికల గురించి చర్చించామని సిఎం సిద్ధరమాయ్య అన్నారు. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొం టోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

# రాజధాని భూములపై త్రిసభ్య కమిటీ భేటీ

**ఎంపిక చేసిన ప్లాట్లకు వాస్తు సమస్యలు**

**రైతులు కోరితే మరోచోట కేటాయిస్తామన్న మంత్రి పెమ్మసాని**



**అమరావతి,నవంబర్ 29 :** సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాజధాని రైతులపై త్రిసభ్య కమిటీ సమావేశం జరిగిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ అధికారులతో త్రీ మెన్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. 156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఒక వేళ వాస్తు బాగాలేని రైతులు తమకు వేరే చోట కావాలని చెప్తే కేటాయిస్తారని అన్నారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని.. ఒక నెలలోనే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సెపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంఠాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు. వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు, లంక భూములపై చర్చించను న్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామ కంఠాల్లో ఎవరికైతే ఎలాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాలు నేపథ్యంలో అన్ని వెర్ఫి÷ చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. లంక భూములు విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్‌అండ్‌బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుంద న్నారు. ఆర్‌అండ్‌బి ఇవ్వాల్సిన పరిహారాన్ని సీఆర్డీఏ ముందుగా చెల్లిస్తుందన్నారు. 9గంటలకు అని సమయం ఇచ్చామనని.. అయితే కొందరు రైతుల అలస్యంగా వచ్చారని తెలిపారు. వచ్చే సమావేశం నాటికి అందరినీ పిలుస్తామని నారాయణ పేర్కొన్నారు.

# తిరుమల కల్తీనెయ్యి కేసు

**మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు**

**తిరుమల,నవంబర్29:** తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది.

కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు.

2019- 2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు.

దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ మావోయిస్టుల కలకలం

**ఎర్రమల కొండ ప్రాంతంలో ఉన్నట్లు అనుమానం**

**ఛత్తీస్ గఢ్ స్పెషల్ పోలీస్ టీమ్స్ కూంబింగ్**

**గతంలో జనశక్తి నక్సలైట్ల సంచారం**



**తోవ్వ ప్రతినిధి. నవంబర్ 29**

రెండవ తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో మళ్లీ మావోయిస్టుల సంచారం కలకలం రేపింది. నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల మండలం పరిధిలోని ఎర్రమల కొండ ప్రాంతంలో సంచరిస్తున్నారనే సమాచారం మేరకు ఛత్తీస్గఢ్ ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. ఎర్రమల కొండ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మావోయిస్టుల ఉనికిపై పక్కా సమాచారం మేరకు ఛత్తీస్ గఢ్ నుంచి దాదాపు 20 మందికి పైగా పోలీసులు కొలిమి గుండ్లకు వచ్చారు. ఈ బృందాల్లోని పోలీసు సిబ్బంది ఎర్రమల కొండలోని సున్నిత ప్రాంతాలైన నేల బిలం, ఓబులేసు కోన, ఎర్రకోన ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడు తున్నారు. అయితే ఈ ప్రాంతాన్ని మావోయిస్టులు షెల్టర్ జోన్ గా మార్చుకున్నాయని పోలీసులు భావిస్తున్నారు.కార్మికులుగా సేఫ్ జోన్లో...ఎర్రకొండ ఉన్న కొలిమిగుండ్ల ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలు అధి కంగా ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో ఒడిశా, ఛత్తీస్గఢ్, జార?ండ్, బిహార్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పని చేస్తున్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బలు త గులుతూనే ఉన్నాయి. ఇటీవలే మారెడుమిల్లిలో మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్కౌంటర్, ఏపీలోని పలు ప్రాంతాల్లో 50 మంది నక్సల్స్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కార్మికులు ము సుగులో మావోయిస్టులు ఈప్రాంతాన్ని తమకు షెల్టర్ జోన్ గా మార్చుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నేప థ్యంలోనే ఛత్తీస్గఢ్ పోలీసు బృం దాలు నేరుగా వచ్చి కూంబింగ్ చేపడుతున్నాయి బెలుం గుహలు పరిసర ప్రాంతాల్లో నక్సల్స్ సంచారం ఇప్పుడేం కొత్త కాదు. గత పదేళ్ల క్రితం జనశక్తి నక్సల్స్ ఇక్కడే సంచారించే వారు. గతం లో కూడా నక్సల్స్, పోలీసులకు మధ్య ఈ ప్రాం తంలో కాల్పులు జరగడం కర్నూలు జిల్లాలో సం చలనం రేకెత్తించింది. తాజాగా మావోయిస్టులు కోసం ముమ్మరంగా జరుగుతున్న కూంబింగ్ ఆప రేషన్ స్థానికుల్లో కలవరం మొదలైంది

# తల్లిని, ఆమె ప్రేమికుడిని చంపిన కొడుకు

**- మృతదేహాలతో పోలీస్ స్టేషన్‌కి లొంగివేత - అక్రమ సంబంధం కారణమని ఆరోపణ**

**- మృతదేహాలు ట్రక్కులో తీసుకువెళ్లి "నేనే చంపాను" అని పోలీసులకు వెల్లడింపు**




**సిర్సా, నవంబర్ 29**

హర్యానా రాష్ట్రంలోని సిర్సా జిల్లా సికందర్‌పూర్ గ్రామంలో జరిగిన డబుల్ మర్డర్ కేసు స్థానికులను తీవ్ర కలవరానికి గురిచేసింది. 30 ఏళ్ల రాజ్‌కుమార్ అనే వ్యక్తి తన తల్లి అంగూరి దేవి (47) మరియు ఆమె ప్రేమికుడు లేఖరాజ్ (48) ను ఇంట్లోనే దుపట్టాతో గొంతు నులిమి హత్య చేశాడు. ఆ తర్వాత ఈ ఇద్దరి మృతదేహాలను ట్రక్కులో ఎక్కించి సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సదర్ పోలీస్ స్టేషన్‌కు నేరుగా తీసుకెళ్లి, తనే హత్యలకు కారణమని ప్రశాంతంగా లొంగిపోయాడు. ఈ ఘటన వివరాలు వెలుగులోకి రావడంతో మొత్తం ప్రాంతం ఆందోళనకు లోనైంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, రాజ్‌కుమార్ తల్లి అంగూరి దేవికి గత 15 ఏళ్లుగా లేఖరాజ్‌తో సంబంధం ఉందని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారని తెలిసింది. ఈ సంబంధం కారణంగా కుటుంబంలో పదేపదే విభేదాలు చెలరేగేవని, భర్త పాలా రామ్ మరియు కుమారుడు రాజ్‌కుమార్ పలు మార్లు ఈ వ్యవహారాన్ని ఆపాలని హెచ్చరించినా అంగూరి దేవి పట్టించుకోలేదని కుటుంబీకులు పోలీసులకు తెలిపారు. అనేక సార్లు గ్రామ పెద్దలు పంచాయతీలు నిర్వహించినా సమస్యకు పరిష్కారం దొరకలేదు. చివరకు ఆగ్రహావేశంలో రాజ్‌కుమార్ ఈ విషాదకర చర్యకు దిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసుల ప్రకారం, రాజ్‌కుమార్ ట్రక్కులో మృతదేహాలతో స్టేషన్‌కు చేరిన సమయంలో పూర్తిగా స్థిరమైన ధోరణిలో కనిపించాడని తెలిపారు. తాను చేసిన పని గురించి ఏమాత్రం పశ్చాత్తాపం లేకుండా, కుటుంబ గౌరవం కోసం ఈ చర్యకు పాల్పడ్డానని స్పష్టంగా చెప్పాడని స్టేషన్ సిబ్బంది పేర్కొన్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. క్రైం సీన్‌ను పరిశీలించేందుకు మరో ప్రత్యేక బృందాన్ని పంపించారు. స్థానిక గ్రామస్తులు మాత్రం ఈ ఘటనపై తీవ్ర ఆశ్చర్యానికి గురయ్యారు. ఒకే కుటుంబం నుంచి ఇంత ఘోరమైన ఘటన వెలువడడం గ్రామంలో ఆందోళన వాతావరణాన్ని ఏర్పరచింది. రాజ్‌కుమార్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉండటం మరింత విచారకర పరిస్థితిని సృష్టించింది. గ్రామ పెద్దలు ఇలాంటి కుటుంబ కలహాలు ఇటువంటి దారుణ పరిణామాలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తూ, హత్యకు దారి తీసిన మోటివ్‌ను పూర్తిగా వెల్లడించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# మావోయిస్టులకు మరో దెబ్బ

**అనంత్ అలియాస్ వికాస్ లొంగిపోవడం సంచలనం**

**లేఖ విడుదలైన 24 గంటల్లోనే పోలీసుల ఎదుట సరెండర్**

**మరియు 10 మంది మావోయిస్టులతో కలిసి లొంగివేత**

**మొత్తం ఐదు రాష్ట్రాల్లో కోట్ల రూపాయల రివార్డు**

**సాయుధ పోరాటం తాత్కాలిక విరమణ నిర్ణయం**

**ప్రధాన స్రవంతిలోకి రావాలని పార్టీ పిలుపు**



**గోండియా, నవంబర్ 29**

మావోయిస్టు కార్యకలాపాలకు పెద్ద ఎదురుదెబ్బగా మహారాష్ట్ర–మధ్యప్రదేశ్–ఛత్తీస్‌గఢ్ (ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీలో ముఖ్య భూమిక పోషిస్తున్న ప్రతినిధి అనంత్ అలియాస్ వికాస్ పోలీసుల ఎదుట లొంగిపోయిన ఘటన నక్సల్ విభాగాల్లో సంచలనాన్ని రేపింది. మహారాష్ట్రలోని గోండియా జిల్లా దారేక్ష పోలీస్ స్టేషన్ వద్ద అనంత్‌తో పాటు పది మంది మావోయిస్టులు లొంగిపోవడం భద్రతా విభాగాలు ప్రధాన విజయంగా భావిస్తున్నాయి. ఐదు రాష్ట్రాల్లో అనంత్‌పై కోటి రూపాయలకు పైగా రివార్డు ఉండటం ఈ లొంగివేతకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. లొంగిపోయిన వారిలో అత్యంత కీలక బాధ్యతలు నిర్వహించిన ఐదుగురు ఉన్నారని అధికారులు తెలిపారు. గమనార్హంగా, జనవరి 1వ తేదీన లొంగిపోవడానికి సిద్ధమని అనంత్ ఇటీవల విడుదల చేసిన లేఖ, మావోయిస్టు వర్గాల్లో విస్తృత చర్చకు దారి తీసింది. అయితే ఆ లేఖ వెలువడిన 24 గంటలు గడవకముందే ఆయన పోలీసులకు లొంగిపోవడంతో ఇది ముందస్తు చర్చల ఫలితమా లేదా భద్రతా ఒత్తిడికి సంబంధించిన చర్యనా అన్నది పరిశీలనలో ఉంది. అనంత్ విడుదల చేసిన ఆడియో సందేశాల్లో, "పార్టీ పరిస్థితులను పరిశీలించి సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలనే నిర్ణయం తీసుకుంది" అని పేర్కొనడం మావోయిస్టు వ్యూహాత్మక మార్పులకు సంకేతంగా భావిస్తున్నారు. తాజా ఆడియో సందేశాల్లో అనంత్, సాయుధ పోరాటం ప్రస్తుత పరిస్థితుల్లో అనుకూలంగా లేదని, సహచరుల ప్రాణ నష్టం ఎక్కువైందని స్పష్టం చేశారు. సోనుదాదా, సతీశ్‌దాదా, చంద్రన్న వంటి పలువరు మావోయిస్టులు ఇప్పటికే ఆయుధాలు వదిలి ప్రభుత్వ పునరావాస పథకాలను అంగీకరించారని తెలిపారు. '

'ఇది లొంగిపోవడం కాదు%ా% ఇది విప్లవానికి ద్రోహం కాదు. ప్రజల సమస్యలను మరో మార్గంలో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం మాత్రమే" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ లోపల చర్చలు, తాత్కాలిక విరమణపై ఉద్యమకారులు ఏకాభిప్రాయానికి రావాలని, అయినప్పటికీ వెంటనే తీసుకోవలసిన నిర్ణయాలు ఉన్నాయని చెప్పారు. అనంత్ పిలుపు మావోయిస్టు శిబిరాల్లో ఆందోళనను, భద్రతా విభాగాల్లో అప్రమత్తతను కలిగిస్తోంది. ఏకైక నాయకత్వం లేకపోవడం, కార్యకర్తల వైఫల్యాలు, ఆపరేషన్లలో నష్టం వంటి అంశాలు మావోయిస్టు అంతర్గత వ్యవస్థను బలహీనపర్చినట్లు భద్రతా సంస్థలు విశ్లేషిస్తున్నాయి. ప్రభుత్వ పునరావాస పథకాల ప్రభావం పెరుగుతున్న సమయంలో ఈ లొంగివేతలు వేగం పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. గోండియా జిల్లా పోలీస్ అధికారులు అనంత్ మరియు అతని బృందాన్ని రక్షణ కవచంలోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది.

## చత్తీస్ ఘడ్ లో 80 శాతం

# మావోయిజం అంతం

**మిగిలిన 20 శాతం మంది లొంగిపోవాలి లేదా నిర్మూలిస్తాం ....**

**శ్యాం దాదాకు ఇక్కడే పునరావాసం కల్పించాం**

**ఛత్తీస్ గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ కీలక వ్యాఖ్యలు**

**తొవ్వ ,ప్రతినిధి,నవంబర్ 29:**



ఛత్తీస్ ఘడ్ లో (బస్తర్ , దంతెవాడ తూర్పు బస్తర్ ,పశ్చిమ బస్తర్ ప్రాంతాల్లో ) 80 శాతం మావోయిజం అంతమైందని, మిగిలిన 20 శాతాన్ని గడువులోగా నిర్మూలిస్తామని ఛత్తీస్గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు.శనివారం అయన మీడియా తో మాట్లాడు భవిష్యత్లో 'బస్తర్ 2.0' అనే కొత్త అభివృద్ధి నమూనాకు శ్రీకారం చుట్టబోతున్నట్లు వెల్లడించారు. ఇవాళ ఆ రాష్ట్ర రాజధాని రాయ్పూర్లో ఆయన మీడియాతో మాట్లాడారు. నిన్న చత్తీస్గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయిన వరంగల్ జిల్లాకు చెందిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు చైతు అలియాస్ శ్యాందాదాపై వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు చెందిన చైతు ప్రస్తుతం తమ ప్రభుత్వ పునరావాస పథకంలో భాగంగా బస్తర్లో పునరావాసం పొందుతున్నారని చెప్పారు. ఆయనపై రూ.25 లక్షల రివార్డు ఉందన్నారు. ఇంకా అజ్ఞాతం వీడని వారు వెంటనే జనజీవన స్రవంతిలో రావాలని ఆయన కోరారు. అడవుల్లో ఆయుధాలు పట్టుకుని తిరగడంలో ఎలాంటి ప్రయోజనం లేదని, భద్రతా దళాలు మావోయిజాన్ని నిర్మూలించేం దుకు తమ పోరాటాన్ని పూర్తి చేస్తాయన్నారు. లొంగిపోయిన వారి పునరావాసానికి ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.

# పొరుగు వారి హక్కుల ఉద్యమాన్ని చేపడుదాం

**సత్ప్రవర్తనతో సమాజానికి ప్రేమా, శాంతి, మానవత్వం పంచుదాం**



**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి నవంబర్ 29 :**

పొరుగు వారి హక్కుల ఉద్యమాన్ని చేపట్టి సత్ప్రవర్తనతో సమాజానికి ప్రేమ, శాంతి, మానవత్వం పంచుదామని జమాతే ఇస్లాం హిందూ సభ్యుడు హమీద్ అన్నారు. ఆదర్శ పొరుగువారు.. ఆదర్శ సమాజం అనే నినాదంతో స్థానిక ముస్లిం కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు షేక్ మీరా సాహెబ్, ఉస్మాన్, మత గురువు సహిద్ లతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ పొరుగు వారి పట్ల సత్ప్రవర్తనకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఒక ముస్లిం తన పొరుగు వారికి మంచి వ్యక్తి కావాలన్నారు. పొరుగింటి వాతావరణం మంచిగా ఉండాలన్నారు. ఇరుగుపొరుగు వారితో మానవతా సంబంధాలు, సామాజిక ఐక్యత అవసరం అన్నారు. పొరుగింటిని మన ఇంటి మాదిరిగా భావించాలన్నారు. స్వార్థం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో ముస్లిం లు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీలో రామన్న దొర సేవలు మరువలేనివి

**రామన్న దొర దశదినకర్మ కార్యక్రమంలో సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ**



**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి నవంబర్ 29 :**

సిపిఐ పార్టీ సీనియర్ నేత కీర్తిశేషులు బచ్చల రామన్న దొర జీవితం భావితరాలకు ఆదర్శం కావాలని సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. దివంగత బచ్చలి రామన్న దొర దశదినకర్మకు ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు తో కలసి విచ్చేసిన ఆయన ముందుగా రామన్న దొర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామన్న దొర మూడు దశాబ్దాలకు పైగా సిపిఐ పార్టీలో అనితరసాధ్యమైన ఎన్నో ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించారన్నారు. ప్రజా క్షేమమే పరమావధిగా పనిచేసిన వ్యక్తి రామన్న దొర అన్నారు. సర్పంచ్ కావాలనే తన చిరకాల వాంఛను తన సతీమణి సన్యాసమ్మ ద్వారా తీర్చుకున్నాడన్నారు. వయోభారంతో మృతి చెందిన రామన్న దొర అజరామరుడన్నారు. ఆ కుటుంబానికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎంతో చిత్తశుద్ధితో పార్టీ కోసం పనిచేసిన రామన్న దొర వంటి వ్యక్తిని కోల్పోవడం ఈ ప్రాంతానికేగాక, ముఖ్యంగా ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన జీవితాన్ని భావితరాల వారు ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామన్న దొర కుమారుడు బచ్చల బొజ్జన్న దొర, కుటుంబ సభ్యులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు భారత్, దక్షిణాఫ్రికా తొలి వన్డే

### రాంచీ వేదికగా జరగనున్న మొదటి మ్యాచ్

### వన్డే సిరీస్‌లో సత్తా చాటాలని భావిస్తోన్న భారత్

రాంచీ: టెస్ట్ సిరీస్‌లో ఘోరంగా ఓడిపోయి దాదాపు అయిదారు దశాబ్దాల చెత్త రికార్డులను ఖాతాలో వేసుకున్న టీమిండియా వన్డే సిరీస్‌లో సత్తా చాటాలని భావిస్తోంది. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతం గంభీర్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ కోసం రెండు జట్లు సిద్ధంగా ఉన్నాయి. వన్డే సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ నవంబర్ 30, 2025న రాంచీ వేదికలో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడనున్నాయి. టెస్ట్ సిరీస్ ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందని క్రికెట్ ప్రేమికులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అందుకు కారణంగా దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి పెద్ద ఆటగాళ్ళు జట్టులో ఉన్నారు. కనుక వన్డే సిరీస్ కోసం అభిమానులు చూస్తున్నారు. పటిష్ట టీమిండియా వన్డే సిరీస్ లో సఫారీలపై నెగ్గుతారని సంకేతాలు కనిపిస్తున్నాయి. భారత్, దక్షిణాఫ్రికా మధ్య మొదటి వన్డే రాంచీలో స్టేడియం కాంప్లెక్స్‌లో ఆదివారం నాడు జరగనుంది. అయితే స్టేడియానికి వెళ్లి చూడలేని వారు హాయిగా ఇంట్లో కూర్చుని లైవ్ స్ట్రీమింగ్, టీవీ ప్రసార ఆప్షన్లు ఉన్నాయి. వాటి గురించి క్రికెట్ అభిమానులు తెలుసుకోవాలి. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో రాణించిన సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. దీంతో అభిమానుల చూపులన్నీ వాళ్లపైనే ఉండనున్నాయి. ఈ ఇద్దరూ బ్యాటింగ్?లో రాణిస్తే, జట్టుకు భారీ స్కోర్ ఖాయం. సౌతాఫ్రికాపై విరాట్ గత రికార్డులు బాగుండడం, రోహిత్ శర్మ భీకర ఫామ్?లో ఉండడం భారత్?కు కలిసొచ్చే అంశాలు. ఇక రెగ్యులర్ కెప్టెన్ శుభమన్ గిల్, శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమయ్యారు. మహమ్మద్ షమి, బుమ్రా, సిరాజ్ లాంటి సీనియర్ పేసర్లలో ఒక్కరూ లేకుండా ఒక పెద్ద జట్టుతో భారత్ వన్డే సిరీస్ ఆడుతుండడం చాలా ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న సౌతాఫ్రికాను భారత యువ పేసర్లు ఏ మేరకు కట్టడి చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. కెప్టెన్ గిల్ గైర్హాజరులో సీనియర్ ఆటగాడు %ఖూ% రాహుల్ జట్టును నడిపించనున్నాడు. రోహిత్‌కుతో యశస్వీ జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. తర్వాత విరాట్ రానున్నాడు. తిలక్ వర్మ, రిషభ్ పంత్, %ఖూ% రాహుల్‌తో పటిష్ఠ బ్యాటింగ్ లైనప్ ఉంది. మరో సీనియర్



రవీంద్ర జడేజాకు తుది జట్టులో చోటు ఖాయం కాగా, అతడికి తోడు మరో ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్ సుందర్ లేదా నితీశ్ కుమార్ రెడ్డిని ఎంచుకునే అవకాశం ఉంది. వన్డేలేలో కెప్టెన్?గా కేఎల్ రాహుల్ రికార్డ్ మెరుగ్గానే ఉంది. ఇప్పటిదాకా 12 మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియాకు రాహుల్ నాయకత్వం వహించాడు. అందులో 8 వన్డేల్లో భారత్ గెలిచింది. మరో నాలుగింట్లో ఓడింది. ఓవరాల్?గా విన్నింగ్ పర్సెంటేజీ 67 శాతంగా ఉంది. సీనియర్లకు లేకపోవడంతో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణకు తొలి వన్డేలో ఛాన్స్ దక్కే ఛాన్స్ ఉంది. మరి ఈ యువ ఆటగాళ్లు అనుభవజ్ఞులైన సఫారీ బ్యాటర్లకు ఎలా కళ్లెం వేస్తారో చూడాలి. ఒకరకంగా చెప్పాలంటే ఈ పేస్ త్రయానికి మాత్రం సౌతాఫ్రికా సిరీస్ కఠిన పరీక్ష కానుంది. టెస్టు సిరీస్ గెలిచిన ఉత్సాహంలో ఉన్న సఫారీలు వన్డే సిరీస్‌లోనూ సత్తాచాటాలని పట్టుదలతో ఉన్నారు. కెప్టెన్ బవుమా, మార్‌క్రమ్, రికిల్‌టన్, డికాక్, డేవిడ్ బ్రెవిస్, బ్రీట్జ్‌కేలతో బ్యాటింగ్ విభాగం దుర్భేద్యంగా కనిపిస్తోంది. కార్బిన్ బాష్, మార్కో యాన్సెన్ వంటి నాణ్యమైన ఆల్‌రౌండర్లు ఉండగా స్పిన్ భారం కేశవ్ మహారాజ్ మోయనున్నాడు. స్టార్ పేసర్లు రబాడా, నోకియా దూరమైన నేపథ్యంలో ఎంగిడి నేతృత్వంలోని బౌలింగ్ దళం ఎంతమేర రాణిస్తోందో చూడాలి. నెమ్మదిగా ఉండే రాంచీ పిచ్‌పై భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం లేదు. టాస్ గెలిచిన జట్టు తొలుత బౌలింగ్ తీసుకునే అవకాశం ఉంది. కాగా టీమిండియా, దక్షిణాఫ్రికా మధ్య రాంచీ వేదికగా జరగనున్న మొదటి వన్డే మ్యాచ్ జియోహాట్‌స్టార్ యాప్, జియో హాట్‌స్టార్ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేయనున్నారు.

భారత కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఎప్పటిలాగే, మ్యాచ్‌ని చూడటానికి అభిమానులు జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ కలిగి ఉండాలి. టీవీలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ చూడాలనుకునే వారు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో మ్యాచ్ లైవ్ చూడవచ్చు. టాస్ ఆట ప్రారంభానికి 30 నిమిషాల ముందు, అంటే మధ్యాహ్నం 1:00 గంటలకు వేస్తారు. టాస్ తర్వాత భారత్, దక్షిణాఫ్రికా జట్ల ప్లేయింగ్ %శ×% ప్రకటిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు డే అండ్ నైట్ వన్డే ప్రారంభం కానుంది. వాస్తవానికి భారత్‌లో సిరీస్ కనుక ఉదయం వేళ నుంచి సాయంత్రం వరకు మ్యాచ్ ఉంటుందని ఆశించిన ఫ్యాన్సుకు నిరాశే ఎదురవుతోంది.

**భారత్, దక్షిణాఫ్రికా వన్డే సిరీస్: పూర్తి స్క్వాడ్‌లు**

**భారత్ పూర్తి ఆటగాళ్లు**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (కెప్టెన్), తిలక్ వర్మ, రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్

**దక్షిణాఫ్రికా పూర్తి ఆటగాళ్లు**

– టెంబా బావుమా (కెప్టెన్), ఓట్నీల్ బార్ట్‌మన్,మాథ్యూ బ్రీట్జ్‌కే, ర్యాన్ రికెల్టన్, ఐడెన్ మార్క్రమ్, కార్బిన్ బోష్, డెవాల్డ్ బ్రెవిస్, నాంద్రే బర్గర్, క్వింటన్ డి కాక్, రూబిన్ హెర్మన్, కేశవ్ మహారాజ్, టోనీ డి జోర్జీ, మార్కో జాన్సెన్, లుంగి ఎంగిడి, ప్రెనెలాన్ సుబ్రాయెన్

## గంభీర్ ఎమోషనల్ అయితే కష్టమే

### సౌతాఫ్రికా దిగ్గజ ఆటగాడు ఏబీ డివిలియర్స్



సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0–2తో వైట్‌వాష్ కావడంతో, శుభమన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా దిగ్గజ ఆటగాడు ఏబీ డివిలియర్స్, రవిచంద్రన్ అశ్విన్‌తో తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆటగాడిగా గంభీర్ ఎమోషనల్ అవతార్ తనకు తెలుసని, కోచ్‌గా కూడా డ్రెస్సింగ్ రూంలో అదే భావోద్వేగాలను కొనసాగిస్తే అది జట్టుకు మంచిది కాదని డివిలియర్స్ బాంబ్ పేల్చారు.సౌతాఫ్రికా తరఫున ఆడిన గొప్ప ఆటగాళ్లలో ఒకరైన ఏబీ డివిలియర్స్, కోచ్‌గా గౌతమ్ గంభీర్ నాయకత్వ శైలి గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "భారత జట్టు గురించి చెప్పాలంటే ఇది నిజంగా కష్టం. నాయకత్వ విషయంలో %++% (గౌతమ్ గంభీర్) ఎలా ఉంటారో నాకు తెలియదు. ఆటగాడిగా అతను చాలా ఎమోషనల్ వ్యక్తి అని నాకు తెలుసు. ఒకవేళ డ్రెస్సింగ్ రూమ్‌లో కోచ్‌గా కూడా అతను అదే విధంగా ఎమోషనల్‌గా ఉంటే, అది సాధారణంగా జట్టుకు మంచిది కాదు" అని డివిలియర్స్ అన్నారు. అయితే తెరవెనుక గంభీర్ ఎలాంటి కోచ్ లేదా నాయకుడు అనే విషయం తనకు తెలియదని, ఏది సరైనది, ఏది తప్పు అని చెప్పలేనని కూడా డివిలియర్స్ స్పష్టం చేశారు. కొంతమంది ఆటగాళ్లకు మాజీ ఆటగాడు కోచ్‌గా ఉండటం సౌకర్యంగా ఉంటుంది, మరికొందరికి ఆటకు సంబంధం లేని అనుభవజ్ఞుడైన కోచ్ కంఫర్ట్‌గా ఉంటారని ఆయన వివరించారు. రవిచంద్రన్ అశ్విన్, గంభీర్, సౌతాఫ్రికా కోచ్ శుక్రి కాన్రాడ్?ల విభిన్న కోచింగ్ శైలులే సిరీస్ ఫలితాన్ని ప్రభావితం చేశాయా అని డివిలియర్స్‌ను అడిగారు. "ఇది కష్టమైన ప్రశ్న, ఎందుకంటే నేను శుక్రి కింద ఎప్పుడూ ఆడలేదు అలాగే గౌతమ్ గంభీర్, మోర్నే మోర్కెల్, ర్యాన్ టెన్ డోస్చేట్ ఉన్న భారత డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా నేను లేను. టీమ్‌లో అది గొప్పగా కనిపిస్తుంది, కానీ తెరవెనుక పరిస్థితి ఎలా ఉందో నాకు తెలియదు" అని డివిలియర్స్ చెప్పారు.తాను గ్యారీ కిర్‌స్టన్ వంటి మాజీ ఆటగాడి కింద ఆడటం చాలా ఇష్టమని, ఇది కొందరు ఆటగాళ్లకు ఉత్సాహం ఇస్తుందని డివిలియర్స్ తెలిపారు. భారత జట్టు అన్ని విభాగాల్లో పదేపదే తప్పులు చేయడంతో సౌతాఫ్రికా చేతిలో ఘోరంగా ఓటమి పాలైంది. ఈ ఓటమి నేపథ్యంలో గౌతమ్ గంభీర్ కోచింగ్ శైలి, జట్టు ఎంపికపై నిరంతరంగా విమర్శలు కొనసాగుతున్నాయి.

## 9 ప్రపంచ రికార్డుల ముంగిట కోహ్లి

క్రికెట్ ప్రపంచంలో కింగ్ కోహ్లీగా ప్రఖ్యాతి గాంచిన విరాట్ కోహ్లీకి నవంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్‌ల సౌతాఫ్రికా సిరీస్ చాలా కీలకం కానుంది. ఇది కోహ్లీకి కేవలం ఒక సాధారణ సిరీస్ కాదు, ఏకంగా తొమ్మిదికి పైగా అరుదైన ప్రపంచ రికార్డులను తన ఖాతాలో వేసుకునే అద్భుతమైన అవకాశం. అత్యంత వేగంగా 28,000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేయడం నుంచి, ఒకే ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించడం వరకు%ు% ఈ సిరీస్‌లో విరాట్ కొట్టే ప్రతి పరుగు చరిత్ర సృష్టించనుంది.విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డే క్రికెట్‌లో 51 సెంచరీలతో, టెస్టుల్లో 51 సెంచరీలు సాధించిన సచిన్ టెండూల్కర్ రికార్డుతో సమంగా ఉన్నాడు. ఈ సిరీస్‌లో విరాట్ కేవలం ఒక్క సెంచరీ సాధిస్తే, వన్డేల్లో 52 సెంచరీలు పూర్తి చేసుకుంటాడు. తద్వారా అతను ఏ ఒక్క ఫార్మాట్‌లో అయినా అత్యధిక సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా నిలిచి, సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమిస్తాడు. ఈ అరుదైన రికార్డు కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కూడా కోహ్లీ ముందున్నాడు. విరాట్ 28,000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేయడానికి 327 పరుగులు మాత్రమే అవసరం. రాబోయే 23 ఇన్నింగ్స్‌లలో విరాట్ ఈ పరుగులు చేస్తే, అత్యంత వేగంగా 28,000 పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌గా సచిన్ టెండూల్కర్ రికార్డును కూడా బద్దలు కొట్టే అవకాశం ఉంది. అలాగే, ప్రస్తుతం విరాట్ ఖాతాలో 27,673 అంతర్జాతీయ పరుగులు ఉన్నాయి. అతను కేవలం 344 పరుగులు చేస్తే, శ్రీలంక దిగ్గజం కుమార సంగాక్కర (28,016 పరుగులు)ను అధిగమించి, సచిన్ టెండూల్కర్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన రెండవ బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడు. ఈ సిరీస్‌లో విరాట్ సౌతాఫ్రికాపై, భారత గడ్డపై కూడా అనేక ప్రత్యేక రికార్డులు సాధించే అవకాశం ఉంది. కేవలం ఒక సెంచరీ సాధిస్తే, సౌతాఫ్రికాపై 6 వన్డే సెంచరీలు చేసిన ప్రపంచంలోనే ఏకైక బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడు. అలాగే, గెలిచిన మ్యాచ్‌లలో మరో 14 పరుగులు చేస్తే, సౌతాఫ్రికాపై భారత్ విజయాలలో 1000 వన్డే పరుగులు చేసిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టిస్తాడు.

# స్ట్రాంగ్ స్క్వాడ్‌ను సిద్ధం చేసిన ముంబై ఇండియన్స్

### మహిళా ప్రీమియర్ లీగ్ కోసం భారీ కసరత్తు



రెండుసార్లు మహిళా ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, మహిళా ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ కోసం ఒక స్ట్రాంగ్ స్క్వాడ్‌ను సిద్ధం చేసింది. వేలానికి ముందు ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ముంబై ఇండియన్స్, వేలంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ అమెలియా కెర్ కోసం ఏకంగా రూ.3 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించింది. పాత ఆటగాళ్లైన షబ్నిమ్ ఇస్మాయిల్, సంస్కృతి గుప్తా, సజన సజీవన్ మళ్లీ జట్టులోకి రావడంతో ముంబై జట్టు మరింత పటిష్టంగా కనిపిస్తోంది. ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీ యజమాని నీతా అంబానీ, తాము గతేడాది జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. నవంబర్ 27) జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్ వేలం గురించి మాట్లాడిన ముంబై ఇండియన్స్ సహ–యజమాని నీతా అంబానీ, వేలం రోజు చాలా ఉత్సాహంగా, కొన్నిసార్లు టెన్షన్‌గా కూడా గడిచిందని అన్నారు. 2025లో ఛాంపియన్‌గా నిలిచిన జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయడమే తమ ప్రధాన వ్యూహమని ఆమె వెల్లడించారు. కీలకమైన ఆటగాళ్లు తిరిగి జట్టులోకి రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వేలంలో అమెలియా కెర్ తిరిగి జట్టులోకి రావడం అలాగే షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్, సజన సజీవన్, సంస్కృతి గుప్తా వంటి నలుగురు భారతీయ ప్లేయర్లు మళ్లీ రావడం ముంబై ఇండియన్స్‌కు పెద్ద బలం అని ఆమె అన్నారు. అంతేకాకుండా రాహిలా ఫిర్దౌస్, నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ వంటి యువ ప్రతిభావంతులతో పాటు, పూనమ్ ఖేమ్నార్, మిల్లీ ఇల్లింగ్‌వర్త్, నికోలా కేరీలను కూడా ముంబై ఇండియన్స్ ఫ్యామిలీలోకి స్వాగతించారు. ముంబై ఇండియన్స్ జట్టు ఇప్పటికే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు, నాట్ సైవర్–బ్రంట్, హేలీ మాథ్యూస్, అమన్‌జోత్ కౌర్, జి కమలిని వంటి ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. వేలంలో ఇటీవల టీ20 ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన అమెలియా కెర్, ఫాస్ట్ బౌలర్ షబ్నిమ్ ఇస్మాయిల్ తిరిగి రావడం కోర్ టీమ్‌ను మరింత పటిష్టం చేసింది. ప్రపంచ కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా న్యూఢిల్లీలో జరిగిన వేలానికి హాజరై, వేలం టేబుల్‌పై వ్యూహాలను రచించడంలో కీలక పాత్ర పోషించారు. వేలంలో తన అనుభవం గురించి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "నేను మొదట్లో కొంచెం కంగారు పడ్డాను, కానీ మేము ప్రణాళిక చేసిన విధానం, అందరి భాగస్వామ్యం నాకు చాలా బాగా నచ్చింది. నీతా అంబానీ ఎప్పుడూ జట్టుకు సపోర్టుగా ఉండి మాకు అండగా నిలుస్తారు. మా పాత సహచరులలో ఎక్కువ మందిని మేము తిరిగి పొందాము. ఇది ఆ ఆటగాళ్లపై జట్టుకు ఉన్న నమ్మకాన్ని చూపుతుంది" అని అన్నారు. ముంబై ఇండియన్స్ విజయాలలో సైకా, సజన, సంస్కృతి వంటి ఇండియన్ ప్లేయర్లు కీలక పాత్ర పోషించారు. వారు టోర్నమెంట్‌లో ఎదుగుతున్న స్టార్ ప్లేయర్‌లుగా నిలిచారు. ముంబై ఇండియన్స్ జట్టు.. అనేక ప్రపంచ కప్‌ల విజేత అయిన నికోలా కేరీ, యువ ఫాస్ట్ బౌలర్ మిల్లీ ఇల్లింగ్‌వర్త్ అనే ఆస్ట్రేలియన్ జోడీని కూడా తమ జట్టులో చేర్చుకుంది. అలాగే యంగ్ ఇండియన్ టాలెంటుకు సపోర్ట్ ఇచ్చే తమ విధానానికి అనుగుణంగా, భారతీయ ఆల్‌రౌండర్‌లు నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ్‌లను కూడా కొనుగోలు చేసింది. వీరిద్దరూ తొలిసారి డబ్ల్యూపీఎల్ లో ఆడనున్నారు.



# రామ్‌ను లవ్ యూ అనేసిన భాగ్యశ్రీ

ఇక రెండ్రోజుల క్రితం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రా కింగ్ తాలూకా మ్యూజిక్ కాన్సర్ట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. రామ్‌పై ప్రశంసల వర్షం కురిపించింది. మీరు కింగ్ ఆఫ్ హార్ట్స్... ఐ లవ్ యూ అంటూ అందరిముందు ఓపెన్ అయ్యింది. దాంతో భాగ్యశ్రీ – రామ్‌ల మధ్య ఏదో జరుగుతుందని జనాలు ఫిక్స్ అయ్యారు. ఇంత జరుగుతున్నా రామ్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం కూడా అనేక అనుమానాలకు తావిచ్చింది. తాజాగా భాగ్యశ్రీ భోర్సేతో ప్రేమాయణంపై రామ్ పోతినేని స్పందించారు. ఆంధ్రా కింగ్ తాలూకా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఛానెల్‌తో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 16 ఏళ్లకే కెరీర్ ప్రారంభించారు, చాలామంది హీరోయిన్స్‌తో వర్క్ చేశారు. ఇప్పటి వరకు మీ గురించి ఒక్క రూమర్ లేదు.. కానీ ఈ ఫిల్మ్‌కు ఎందుకో రూమర్స్ బయటికొచ్చాయని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి రామ్ స్పందిస్తూ.. ఈ సినిమాకు పాట రాసినప్పటి నుంచి ఇది స్టార్ట్ అయ్యింది. లేకపోతే ఎందుకు స్టార్ట్ అవుతుంది. ఇప్పటి వరకు పాట రాయలేదు, ఫస్ట్ టైం పాట రాశా. ఈ సాంగ్ రాసేసరికి హీరోయిన్ ఎంపిక కూడా జరగలేదని రామ్ తెలిపారు. దాంతో భాగ్యశ్రీ భోర్సేతో తాను డేటింగ్ చేస్తున్నట్లుగా వస్తున్న ఊహాగానాలకు రామ్ పోతినేని చెక్ పెట్టినట్లయ్యింది. కాగా కెరీర్‌లో చాలా మంది హీరోయిన్లతో వర్క్ చేసినప్పటికీ రామ్ గురించి పెద్దగా ఎలాంటి రూమర్స్ రాలేదు. అలాంటిది భాగ్యశ్రీ భోర్సేతో ఆయన డేటింగ్ చేస్తున్నాడంటూ వార్తలు రావడం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. దీనికి కారణాలు లేకపోలేదు. రామ్, భాగ్యశ్రీలు పోస్ట్ చేసిన ఫోటోలు, వీడియోలలో బ్యాక్‌గ్రౌండ్, వస్తువులు ఒకేలా ఉండటంతో వీరిద్దరి మధ్య ఏదో జరుగుతుందన్న రూమర్స్‌కు బలం చేకూరేలా చేశాయి. ఇక ఎన్నడూ లేని విధంగా రామ్ పోతినేని రచయితా మారి ఈ సినిమా కోసం ఓ సాంగ్ కూడా రాశాడు. ఇది భాగ్యశ్రీని ఉద్దేశించి రాసినదేనని గాసిప్స్ వైరల్ అయ్యాయి.

# ఎన్టీఆర్ సినిమా టైటిల్ డ్రాగన్ కాదా?




టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ – 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమా 'డ్రాగన్ '. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ పాన్–ఇండియా మూవీపై సినీ వర్గాల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో 'కాంతార' బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ఫస్ట్ లుక్‌లు అభిమానుల్లో అంచనాలను ఆకాశానికి చేరాయి. అయితే, ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కు 'డ్రాగన్' అనే పేరు ఫైనల్ కాలేదని నిర్మాతలు చెప్పడం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ చ%చీ=%31. ప్రస్తుతం వర్కింగ్ టైటిల్ 'డ్రాగన్' అనే పేరు పెట్టారు. ఈ సినిమా 2024 చివర్లో అధికారికంగా అనౌన్స్ అయినప్పటికీ, ప్రిత్విరాజ్ సుకుమారన్, రాజమౌళి వంటి వాళ్లు 'డ్రాగన్' అని పలు సందర్భాల్లో ప్రస్తావించడంతో ఆ పేరే ఫైనల్ అన్న అభిప్రాయం ఏర్పడింది. దీంతో యాక్షన్, మాస్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను థియేటర్లలో కట్టిపడేస్తుందని ఇండస్ట్రీలో గట్టి నమ్మకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ మూవీ టైటిల్ ఫైనల్ కాలేదని నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ స్పష్టం చేశారు.తాజాగా నిర్మాత మైత్రి రవి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.." 'డ్రాగన్' కేవలం టెంటేటివ్ టైటిల్స్‌లో ఒకటి మాత్రమే. ఇంకా చాలా ఆప్షన్స్ పరిశీలిస్తున్నాం. మూవీ స్కేల్, ఎన్టీఆర్ క్యారెక్టర్ డిమాండ్‌కు తగ్గట్టు అంతర్జాతీయ స్థాయి టైటిల్ ఫిక్స్ చేస్తాం" అని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జోరుగా సాగుతోంది. ఆఫస్ట్ షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాలో భారీ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. 2026లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది ఒక యూనివర్సల్ బ్లాక్‌బస్టర్ అవుతుందని టాలీవుడ్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.అయితే ఇప్పుడు మూవీ నిర్మాతల కామెంట్స్ తో ఇంతకీ సినిమా టైటిల్ ఏంటీ? అనే చర్చ మొదలైంది. ఇండస్ట్రీలో ఏ విషయం దాచాలని ప్రయత్నించినా.. బయటపడకుండా కాపాడటం చాలా కష్టం. ముఖ్యంగా మూవీ అప్డేట్స్, టైటిల్స్ విషయంలో మూవీ మేకర్స్ ఎంత జాగ్రత్త పడినా.. ఎప్పుడో ఒక్కసారి బయటపడుతునే ఉంటాయి. గతంలో కొరటాల శివ – మెగాస్టార్ చిరంజీవి కాంబో మూవీ ఆచార్య సినిమా టైటిల్‌ను, అధికారికంగా ప్రకటించే ముందే చిరంజీవి స్వయంగా ఒక ఈవెంట్‌లో పొరపాటున బయటపెట్టారు. వెంటనే సారీ చెప్పినా, అప్పటినుంచి "మెగా లీక్స్" అనే పదం ఇండస్ట్రీలో బాగా ప్రాచుర్యం పొందింది.

# ఫ్యాన్స్‌కు బాలయ్య 'డబుల్' ట్రీట్..

బాలకృష్ణ ప్రస్తుతం హిట్ కాంబినేషన్ ను రిపీట్ చేస్తున్నాడు. తనకు ఇప్పటికే తనకు సింహా, లెజెండ్, అఖండ వంటి హిట్స్ ఇచ్చిన దర్శకుడు బోయపాటి




శ్రీనుతో నాల్గోసారి 'అఖండ 2 తాండవం' సినిమాతో పలకరించబోతున్నాడు. ఈ సినిమా డిసెంబర్ 5న ప్యాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ, భోజ్ పురి, అవథ్ భాషల్లో విడుదల కాబోతుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ అఖండ 2 తాండవం పై అంచనాలు పెంచేశాయి. ఈ సినిమా తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీలో భారీ బిజినెస్ చేసినట్టు సమాచారం. అంతేకాదు బాలకృష్ణ కెరీర్ లో తొలి ప్యాన్ ఇండియా చిత్రం ఇదే కావడం గమనార్హం. ఓ హీరో సినిమా 65 యేళ్ల వయసులో ప్యాన్ ఇండియా లెవల్లో విడుదల కావడం అనేది మాములు విషయం కాదు. రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, మోహన్ లాల్ తర్వాత ఈ ఏజ్ లో ప్యాన్ ఇండియా వ్యాప్తంగా తన సినిమాను విడుదల చేసిన సీనియర్ హీరోగా బాలయ్య రికార్డులకు ఎక్కాడు. తాజాగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేస్తోన్న చిత్రంలో చారిత్రక పాత్రలో కనువిందు చేయబోతున్నాడు. ఈ మూవీలో బాలకృష్ణ మరోసారి డ్యూయల్ రోల్లో చేయబోతున్నట్టు తెలుస్తుంది. ఇద్దరు రాజులు కత్తితో పట్టుకున్న ఫోటో ను విడుదల చేశారు. వీరిసింహారెడ్డి తర్వాత మరోసారి గోపీచంద్ మలినేనితో మరోసారి డ్యూయల్ రోల్ ఫార్ములాతోనే ఆడియన్స్ ముందుకు రాబోతున్నాడు. ఇక బాలయ్య, బోయపాటి శ్రీను విషయానికొస్తే.. వీళ్ల కాంబినేషన్ లో వచ్చిన అన్ని సినిమాల్లో బాలకృష్ణ డ్యూయల్ రోల్స్ చేయడం విశేషం. తాజాగా గోపీచంద్ మలినేని .. బాలకృష్ణ తో చేయబోతున్నది చారిత్రక నేపథ్యమున్న సినిమా. ఈ సినిమా పూజా కార్యక్రమానికి ఏపీ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ హాజరై స్క్రిప్ట్ ను నిర్మాతలకు అందజేశారు. బి.గోపాల్ తొలి షాట్ కు క్లాప్ కొట్టారు. బాలయ్య చిన్న కూతురు తేజస్విని కెమెరా స్విచ్చాన్ చేశారు. ఫస్ట్ షాట్ కు బాబీ, బోయపాటి శ్రీను, బుచ్చిబాబు సమిష్టిగా డైరెక్ట్ చేశారు. ఈ కార్యక్రమానికి స్టార్ దర్శకులు, అనేక మంది నిర్మాతలు హాజరయ్యారు.

## ఆన్‌లైన్ వేధింపులపై

# సమంత పోరాటం

ప్రముఖ నటి సమంత, మహిళలపై ఆన్‌లైన్‌లో పెరుగుతున్న వేధింపులను ఎదుర్కోవడానికి ముందుకు వచ్చారు. ఈ లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'యూఎన్ విమెన్ ఇండియా'తో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. మహిళలపై డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న హింసను నివారించేందుకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకూ జరుగనున్న 16 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు సమంత ఇప్పటికే తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా తన 37 మిలియన్ల అనుచరులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను వెల్లడించారు. "సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, డీప్ ఫేక్ చిత్రాలు వంటి అనేక రూపాల్లో మహిళలు దాడులకు గురవుతున్నారు. గతంలో ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ ప్రపంచానికి మారాయి. ఇవి మనసును దెబ్బతీసేలా, ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా ఉంటాయి," అని సమంత భావోద్వేగంతో తెలిపారు. తాను కూడా ఇలాంటి పరిస్థితులను పలుమార్లు ఎదుర్కొన్నానని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళల్లో ఆన్‌లైన్ హింసపై అవగాహన పెంపొందించడం అని సమంత వివరించారు. డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు మరింత ప్రభావవంతమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తప్పనిసరిగా అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు గర్వకారణమని సమంత పేర్కొన్నారు.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ స్వాగతం
ఆదివారం
30-11-2025

# ఓరుగల్లు అభివృద్ధి పనులు వేగం పెంచాలి

## వరంగల్ అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమీక్ష



- ప్రధాన కేంద్ర ప్రాజెక్టుల పురోగతిపై స్పష్టమైన దిశా నిర్దేశం
- భద్రకాళి దేవాలయం వద్ద టూరిజం అభివృద్ధి పరిశీలన
- మమ్మునూరు ఎయిర్‌పోర్ట్ భూమి సేకరణపై దృష్టి
- రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ & టెక్స్టైల్ పార్క్ పురోగతిపై సమీక

**తొవ్వ వరంగల్, నవంబర్ 29:**
ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, అలాగే టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ అధికారులతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హరిత ప్లాజాలో సమావేశమై వరంగల్‌కు సంబంధించిన కీలక అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. అనంతరం కాజీపేటలోని రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను సందర్శించి అక్కడి పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. భద్రకాళి దేవాలయం పరిసరాల్లో పర్యాటక వసతుల విస్తరణ, అభివృద్ధి పనులపై మంత్రి విపులంగా చర్చించారు. ప్రాంతీయ పర్యాటక రంగం మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారులకు వివరించారు. మమ్మునూరు విమానాశ్రయానికి భూసేకరణ ప్రక్రియలో ఎదురైన సమస్యలను పరిష్కరించి వేగవంతం చేయాలని సూచించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ వంటి భారీ కేంద్ర ప్రాజెక్టుల పురోగతిని మంత్రి సమీక్షిస్తూ, నిర్ణీత గడువులో పనులు పూర్తి కావాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ ఉపాధికి, పరిశ్రమల వృద్ధికి కీలక మద్దతు ఇస్తాయని ఆయన గుర్తు చేశారు.అదేవిధంగా, వేలిస్థంభాల దేవాలయం అందచందాలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వరంగల్‌ను చారిత్రక, పర్యాటక, పారిశ్రామిక నగరంగా

# ఘనంగా కేసీఆర్ దీక్ష దివాస్

**తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ నేత కేసీఆర్**

**ఆమరణ దీక్ష చేపట్టిన చారిత్రక దినం.**

**బిఆర్ఎస్ రాష్ట సీనియర్ నేత నర్సంపేటమాజీశాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.**



**తొవ్వ స్వాగతం ,నర్సంపేట, నవంబర్ 29**
తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో" అని నినదించి తన ప్రాణాలనుసైతంలెక్కచేయకుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు ఇది.తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఒక అపూర్వ ఘట్టం, యావత్ తెలంగాణ ప్రజలని, తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను ఏకం చేసిన దీక్ష .తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివస్ నిలుస్తుంది.2009 నవంబర్ 29వ తేదీన భారత రాష్ట్ర సమితి (అప్పటి టీఆర్ఎస్) అధ్యక్షులు కేసీఆర్ గారు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి, స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసింది.దీక్షకు వెళ్లే ముందు "తెలంగాణ వచ్చుడో - కేసీఆర్ సచ్చుడో" అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండ వర్గాల తెలంగాణ ప్రజలను ఏకం చేసింది. సమగ్ర భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చింది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి.. కులాలకు, మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివస్. ప్రత్యేక తెలంగాణ కళ కలగానే మిగిలిపోతుందేమో అన్న సమయంలో, అమరవీరుల నెత్తురుతో వారి త్యాగాలతో తెలంగాణ నేల తడిసి ముద్దవుతున్న సమయంలో ఎత్తిన జెండా విడవకుండా, పదవులను గడ్డి పోచాల్లా విసురుతూ తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర నినాదం ఇంకా బలంగానే ఉందని అనేకసార్లు నిరూపించి త్యాగాలకు త్రొవ్వచూపిన తీరు చరిత్ర పుటల్లోపదిలంపదిలం.అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్,పట్టణ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,జిల్లా నాయకులు, మాజీ కాన్సిలర్లు,పట్టణ కమిటీ బాధ్యులు,అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు,మహిళా అధ్యక్షురాలు,మహిళా కమిటీ బాధ్యులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ పార్టీలో చేరిక.

**తొవ్వ స్వాగతం,నల్లబెల్లి, నవంబర్ 29,**
నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన జక్కోజు కృష్ణ, కొండ్లె శ్రావణ్, మంద లోకేష్, త్రికోవెల గోవర్ధన్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డిసమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డిమాట్లాడుతూ నరేంద్ర మోదీగారి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రహించి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో యువకులకు ఎక్కువ ప్రాధ్యానత కల్పిస్తూ,వారిని ప్రజా ప్రతినిధులను చేస్తానని అన్నారు..స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందన్నారు.స్థానిక ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థుల గెలుపుకై సైనికుల్లా ప్రతి కార్యకర్త పని చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,బీజేపీ నల్లబెల్లి మండల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉంటే ఒక్కరోజు, ఇప్పుడు పది రోజుల నాటకాలు

- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని సవాల్
- కాంగ్రెస్ రెండేళ్ల పనిపై ప్రజలకు నివేదిక ఇస్తామని మంత్రి వ్యాఖ్య
- కేసీఆర్ కుటుంబమే తెలంగాణతో లాభపడిందని ఆరోపణ
- బీఆర్ఎస్ 'దీక్షా దివస్'పై మంత్రి సీతక్క ఫైర్



**హైదరాబాద్, నవంబర్ 29 :**
బీఆర్ఎస్ చేపట్టిన "దీక్షా దివస్" కార్యక్రమంపై తెలంగాణ మంత్రి సీతక్క తీవ్రంగా విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు కేవలం ఒకరోజే దీక్ష నిర్వహించిన బీఆర్ఎస్, ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత పది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించడం నాటకమేనని ఆమె విమర్శించారు. బీఆర్ఎస్ తమ పదేళ్ల పాలనలో ప్రజలకు ఏ అభివృద్ధి చేసిందో దీక్షా దివస్‌లో చెప్పాలని సీతక్క సవాల్ విసిరారు. అదే సమయంలో, రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించేందుకు తాము పది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటిని అడ్డుకోవడానికే బీఆర్ఎస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆమె ఆరోపించారు. సీతక్క మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడిన తర్వాత వందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమే అని ఆరోపించారు , తెలంగాణ ప్రజలు ఈ డ్రామాలకు గురి కాబేరని సీతక్క స్పష్టం చేశారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని.

**క్యాంపు కార్యాలయంలో 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500/-**



**తొవ్వ స్వాగతం హనంకొండ , నవంబర్ 29:**
సీఎం సహాయ నిధి కింద ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉపశమనంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయంలో భాగంగా శనివారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500 చెక్కులను అందజేశారు. చికిత్స ఖర్చులు, అత్యవసర ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఆర్థిక భారాలు వంటి కారణాలతో దరఖాస్తు చేసిన వారికి ప్రభుత్వం ఈ సహాయాన్ని మంజూరు చేసిందని.



లబ్ధిదారుల ప్రతి ఫైల్‌ను వ్యక్తిగతంగా పరిశీలించి, త్వరితగతిన మంజూరు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలకు ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం అండగా నిలబడటమే ముఖ్యమని చెప్పారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, గృహ భద్రత వంటి అంశాల్లో చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకురాగలదని అన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపుతున్నామని, అవసరమైన వారందరికీ ఈ నిధి సకాలంలో చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

https://epaper.thovvanews.in

జనరల్ న్యూస్

ఆదివారం-30-11-25

# కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు అంటే చిన్న చూపు,

- లోకల్ వాడు కాదు రా బాబు అంటే ఓట్లు వేస్తిరి,
- ఇసుక లూటి అయితుంది అంటివి ఇప్పుడు ఏమవుతుంది,
- వందలాది ట్రాక్టర్లతో ఇసుక తరలించకపో తుంటివి,
- మాటలు మాట్లాడితే నీతి ఉండాలి సిగ్గుమాలిన మాటలు

**డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్,**



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 29,

కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు కంటికి కనపడటం లేదని కళ్ళు నెత్తికెక్కాయి అని డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. శనివారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో 24% రిజర్వేషన్ బీసీలకు ఉంటే ఇప్పుడు17% కూడా సీట్లు కేటాయించలేక పోతిరి. అని డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్ అన్నారు. సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల్లో పార్టీపరంగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అవతల పార్టీ వాళ్లకు వణుకుడు పుట్టాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వాడు లోకల్ వాడు కాదు సూర్యాపేటలో ఉండేటోడు ఇక్కడ ప్రజలకు అందుబాటులో ఉండడు అని చెప్పిన ఇంటిరా వినకపోతేరి ఓట్లు వేస్తిరి ఇప్పుడు పరిస్థితి ఏంది? ఎప్పుడో రెండు నెలలకు మూడు నెలలకు ఒకసారి మండలాలకు వస్తే 20 ప్రోగ్రాంలు ఒకరోజు పెట్టుకొని ఎక్కడ రెండు నిమిషాలు ఐదు నిమిషాలు మూడు నిమిషాలు ఉండుకుంటూ పోతున్నాడు ప్రజలకు అందుబాటులో లేక పాయె అని ఆయన ఎద్దేవా చేశారు, విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు డోర్నకల్ ఎమ్మెల్యే అందుబాటులో లేకపోతే నా దగ్గరకు వచ్చి మా అబ్బాయికు ఫలాని చోట సీటు కావాలా పలానా చోట సీటు వచ్చింది వేరే కాలేజీలకు మార్చాలా అని చెప్పుకుంటుంటిరీ, నేను ఎమ్మెల్యేని కాదు అని చెప్పినా కూడా ప్రజలు వినే పరిస్థితి లేకపోయా, ప్రజలకు మళ్ళీ నేనే దిక్కు అయిన అని అన్నారు. 4000 పెన్షన్ ఇస్తానంటివి ఎక్కడ, రుణమాఫీ సగం రైతులకు కానే కాలేదు, విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తానంటివి ఎక్కడ, ఇలా చెప్పుకుంటూ పోతే బారెడన్ని పథకాలు ఉన్నాయి ఒక్కటి అమలు చేయలేకపోతుంటివి అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అడిగినంత యూరియా ఇస్తిమి. ఇప్పుడు యూరియా కంట్లో మందేసుకుందాం అన్నా కూడా దొరకదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు, రైతన్నలారా ఒక్కసారి ఆలోచించండి ఆలోచించి పంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటెయ్యండి నెక్స్ట మనదే ప్రభుత్వం నేను ఇక్కడ ఎమ్మెల్యే గా గెలుస్తున్నాను అని ఆయన దీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రెడ్యానాయక్ ఇసుక దోపిడీ చేస్తుండు అంటివి, ఇప్పుడు ఏమవుతుంది వందలాది ట్రాక్టర్ల తోటి ఇసుక చిన్నగూడూరు, నరసింహులపేట, ఆకేరువాగు నుండి తోలుకు పోతుంటివి కదా, నిన్ను ఏమని పిలవాలి మాట్లాడటానికి సిగ్గుండాలి అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తల హర్షద్వానాల మధ్య మాట్లాడుతూ మాటలు మాట్లాడితే నీతి ఉండాలి పనికిమాలిన మాటలు మాట్లాడకూడదు అని ఆయన హెచ్చరించారు. ప్రజలారా ఇప్పటికైనా ఆలోచించుకోండి ఈ ఎమ్మెల్యే మన దగ్గర ఉండేవాడు కాదు ఎక్కడో సూర్యాపేట హైదరాబాద్ తిరిగేటోడు ప్రజలకు అందుబాటులో ఉంటలేదు వచ్చిందంటే 20 గ్రాములు ఒకేసారి ప్రోగ్రాములు పెట్టుకొని పది గంటలకి వస్తానన్న వ్యక్తి మూడింటికి వస్తాడు, అని ఆయన ఎద్దేవా చేశారు, గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి అని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, సీనియర్ నాయకులు బజ్జురు పిచ్చిరెడ్డి, యువజన నాయకులు గుగులోతు రవి నాయక్, ముళ్ళ రమేష్, మాజీ ఎంపీపీ రామచంద్రయ్య, పిఎసిఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, అయ్యుబ్ పాషా, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# నేటి నుండి మండలంలో 11 సెంటర్ లలో అభ్యర్థుల నామినేషన్ పత్రాల స్వీకరణ.

## -జడ్పీ సీఈవో పురుషోత్తం.



**బయ్యారం,తోవ్వ,నవంబర్ 29.**

మండలంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఆర్ఓ లకు,ఏ ఆర్ఓ లకు పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో దీపిక అధ్యక్షతన మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా జడ్పీ సీఈవో పురుషోత్తం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు రెండో విడత పోలింగ్ లో భాగంగా డిసెంబర్ 14న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్,వార్డు మెంబెర్ల నామినేషన్ పత్రాలు నేటి నుండి డిసెంబర్ 2 తారీకు వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని సిఈఓ తెలిపారు.మండల వ్యాప్తంగా పదకొండు గ్రామపంచాయతీలలో నామినేషన్ పత్రాలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.బయ్యారం గ్రామపంచాయతీకి సంబంధించిన ఒక సర్పంచ్,14 వార్డ్ మెంబర్లు నామినేషన్ పత్రాల స్వీకరణ బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆర్ఓ స్వీకరిస్తారు.అదేవిధంగా గౌరారం జిపి కి సంబందించిన సర్పంచ్,10 వార్డ్ మెంబర్లు,గురిమెల్ల జిపి లో సర్పంచ్,8 వార్డ్ మెంబర్లు నామినేషన్ పత్రాలు గౌరారం పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు.ఇర్సులాపురం జిపిలో సర్పంచ్,10 వార్డ్ మెంబర్లు,కోట గడ్డ జిపి లో సర్పంచ్, 8 వార్డ్ మెంబర్లు నామినేషన్ పత్రాలు ఇస్లాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు.కంబాలపల్లి జిపిలో సర్పంచ్,8 వార్డ్ మెంబర్లు,జగత్రావుపేట జిపి లో సర్పంచ్,8 వార్డ్ మెంబర్లు,నారాయణపురం జిపి లో సర్పంచ్, 6 వార్డు మెంబర్లు,అల్లిగూడెం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్లు నామినేషన్ పత్రాలను కంబాలపల్లి పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు.కొత్తగూడెం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్లు,కోయగూడెం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్లు,కస్తూరి నగరం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్లు,కాచనపల్లి జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్లు కొత్తగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారు.కొత్తపేట గ్రామపంచాయతీలో సర్పంచ్,14 వార్డ్ మెంబర్ల నామినేషన్ పత్రాలు కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు. రామచంద్రాపురం జిపి లో సర్పంచ్,10 వార్డ్ మెంబర్లు, తిమ్మాపురం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్ల నామినేషన్ పత్రాలను రామచంద్రాపురం పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు.ఉప్పలపాడు జిపి లో సర్పంచ్,10 వార్డు మెంబర్లు,నర్సా తండా జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్ల నామినేషన్ పత్రాలు ఉప్పలపాడు పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు.వెంకటాపురం జిపి లో సర్పంచ్,6 వార్డ్ మెంబర్లు,ఇసుకమేది జిపి లో సర్పంచ్,6 వార్డ్ మెంబర్లు,మిర్యాలపెంట జిపి లో సర్పంచ్,8 వార్డ్ మెంబర్ల నామినేషన్ పత్రాలను వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు.వెంకట్రాంపురం జిపి లో సర్పంచ్,10 వార్డ్ మెంబర్లు,బాలాజీ పేట జిపి లో సర్పంచ్,10 వార్డు మెంబర్లు,బాల్య తండా జిపి లో సర్పంచ్, 8 వార్డు మెంబర్లు,చర్లపల్లి జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్ల నామినేషన్ పత్రాలను వెంకట్రాంపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు.సంతలాల్ పోడు తండ జిపి లో సర్పంచ్,8 వార్డ్ మెంబర్ల,సింగారం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్ల,నామలపాడు జిపి లో సర్పంచ్,8 వార్డ్ మెంబర్ల,జగ్గు తండా జిపి లో సర్పంచ్, 10 వార్డ్ మెంబర్ల నామినేషన్ పత్రాలను బయ్యారం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలు స్వీకరించనున్నట్టు అధికారులు తెలిపారు.మండలంలోని 29 గ్రామపంచాయతీ పరిధిలో 252 వార్డు మెంబర్లకు,29 సర్పంచులకు ఆయా సెంటర్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలు అందించాలని అభ్యర్థులను కోరారు.ఇతర వివరాల కోసం హెల్ప్ లైన్,కంట్రోల్ రూమ్ నెంబర్ నెంబర్ 91008171 08 ను సంప్రదించాలని జెడ్పి సీఈవో కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు, ఎంపీఓ చంద్రమోహన్,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ డెమోక్రసీ పార్టీకి మాజీ సర్పంచ్

## ఎల్లబోయిన కవిత రాజీనామా.

బయ్యారం,తోవ్వ,నవంబర్ 29.



బయ్యారం మండలంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కవిత,కృష్ణ దంపతులు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ వల్ల మా కుటుంబం అనేక ఆర్థిక నష్టాలకు గురి అయ్యామని,2013 సం,,లో బయ్యారం సర్పంచ్ గా పోటి చేసి న్యూడెమోక్రసీ పార్టీ నుంచి గెలుపొందినట్లు తెలిపారు.పార్టీ అభివృద్ధికి కృషి చేశామని,ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న మాకు సర్పంచ్ అభ్యర్థిగా జగ్గుతండ నుంచి బరిలోకి నిలిచేందుకు రమ్మని పిలిచి,ఇప్పుడు మాట మార్చి సర్పంచ్ అభ్యర్థికి వేరే అభ్యర్థిని సూచించామని న్యూ డెమోక్రసీ నాయకులు తెలిపారని ఇలా చెయ్యడం మమ్మల్ని తీవ్రంగా బాధించిందని దాని కారణంగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు.తదుపరి ఏ పార్టీలో చేరేది ఆలోచించి తగు నిర్ణయం చేసి ప్రకటిస్తామని తమ అభిప్రాయాన్ని మీడియాకు తెలిపారు.కష్టపడి పనిచేసే వారికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో స్థానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# మద్యం డబ్బులతో ప్రలోభపెట్టే అభ్యర్థులను ఓడించాలి.

ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేసేవారిని గెలిపించాలి.

**హామీలు ఇచ్చి విస్మరించిన పాలక పార్టీల మద్దతు దారులను మట్టికరిపించాలి.**

**చెన్నారావుపేట మండల సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.**

**తొవ్వ ,స్వాగతం , చెన్నారావుపేట . నవంబర్ 29:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు మద్యం ఇతర ప్రలోభాలతో ఓట్లుదండుకొనిగెలువాలనుకునే అభ్యర్థులను ఓడించి గ్రామ ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పరిష్కారం కోసం నిబద్ధతతో నిలబడి పోరాడే వారిని సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎన్నుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కోరారు. ఈరోజు ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల సమావేశం కామ్రేడ్ మహమ్మద్ గోర్మియా అధ్యక్షతన పాపయ్య పేట గ్రామంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలక పార్టీలు రాజకీయాలను వ్యాపారంగా మార్చి ఓటర్లను అంగట్లో సరుకులాగా కొనుగోలు చేసి గెలిచి ప్రజలను నిండా ముంచుతున్నారని ఈ క్రమంలో ప్రజా సమస్యలను విస్మరించి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అలాంటి ప్రలోభ పెట్టే అభ్యర్థుల పట్ల గ్రామీణ ప్రజలు ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొత్తగా ఎన్నికయ్యే అభ్యర్థులు రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని అందుకని ప్రజా సమస్యల పరిష్కార కోసం నికరంగా నిలబడే ఎంసిపిఐ(యు) బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న మండల కన్వీనర్ జన్ను రమేష్ కో కన్వీనర్ అబ్బదాసి అశోక్ మండల నాయకులు మొర్రి శ్రీను రాజిరెడ్డి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం.

## పార్టీఅభ్యర్థులనుగెలిపించండి.

**మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి .**

**తొవ్వ ,స్వాగతం , చెన్నారావుపేట . నవంబర్ 29:**



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్ సభ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఒక్కతాటి పై నిలబడి గెలిపించాలని పిలుపునిచ్చారు. మండల స్థాయి సమావేశంలో సర్పంచ్ అభ్యర్థులను గౌరవ శాసనసభ్యులు ఖరారు చేస్తారని ,అదే విధంగా డిసెంబర్ 5 న సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయనున్నారని సీఎం పర్యటనకు ప్రతి ఒకరు హాజరు కావాలి తెలిపారు. గ్రామాలలో పార్టీ నాయకులు , కార్యకర్తలు సమన్వయం తో ఉండి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం
జిల్లా వార్తలు
ఆదివారం 30-11-2025

# కాసుల కోసం సర్పంచ్ పదవికి రావద్దు,

## సేవ గుణం పేరు కోసం బరిలో ఉండాలి,

## గ్రామం అభివృద్ధి కోసం పోటీ చేయండి,

## టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి,



**తొవ్వ స్వాగతం, ప్రతినిధి, కురవి నవంబర్ 29,**

సర్పంచి పదవి వస్తే పైసలు వస్తాయి అని అనుకుంటే ఆ పదవికి పోటీ చేయకుండా ఉండటమే మంచిదని టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో గ్రామ మాజీ సర్పంచులు కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే వాళ్ళు పైసలు పెట్టి పైసలు సంపాదించుకోవడం కోసం అభ్యర్థిగా నిలబడవద్దు, గ్రామ అభివృద్ధి చేయటం కోసం పేరు తెచ్చుకోవడానికి నలుగురిలో శభాష్ సర్పంచ్ అనిపించుకోవడానికి కృషి చేయాలి అని ఆయన అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేసే అంత శక్తి ఉంటేనే సర్పంచ్ బరిలో నిలబడాలని సూచించారు. రూపాయి పెడితే రెండు రూపాయలు రావాలంటే రావు, సర్పంచ్ అభ్యర్థికి డబ్బులు ఉంటే గెలుస్తా అనుకోవడం భ్రమే, ప్రజల తోటి కలుపుగోలుతనం, పనిచేసే లక్షణాలు, ప్రజలను ఆప్యాయతంగా పలకరించే సేవాగుణం, లాంటివి ఉంటేనే సర్పంచిగా గెలవగలుగుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు జోష్ణ వెంకటరెడ్డి, నంసింగం వెంకన్న, కొత్త వెంకన్న, వడ్లకొండ రాములు, ఆంగోత్ హుస్సేన్ నాయక్, బుడేగా లక్ష్మయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, దూదిమట్ల లింగన్న, కార్యకర్తలు నాయకులు సోమనబోయిన లక్ష్మణ్, గొల్లమూడి శ్రీనివాస్ చారి, వడ్లకొండ వీరమల్లు, బూడిద మధు, దొంగల రంగారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

---

### కాచికల్ కాంగ్రెస్ అభ్యర్థిగా

# ఇట్టే లీలా దేవేందర్ రెడ్డి నామినేషన్

## నామినేషన్ కు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు




**తొవ్వ స్వాగతం, ప్రతినిది నెల్లికుదురు, నవంబర్ 29**

మండలంలోని కాచికల్ గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ జనరల్ మహిళా కావడంతో కాంగ్రెస్ అభ్యర్థిగా కాంగ్రెస్ మండల నేత ఇట్టే దేవేందర్ రెడ్డి సతీమణి లీలాను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో శనివారం ఆమె పార్టీ శ్రేణులతో కలిసి ఎర్రబెల్లి గూడెం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రానికి పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలతో కలిసి వెళ్లి నామినేషన్ పత్రాలను అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న కాచికల్ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. తాము కాంగ్రెస్ పార్టీలోనే ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నామని, గత ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు. అందుకు ప్రతిఫలంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల సంపూర్ణ సహకారంతో ఎన్నికల్లో అఖండ మెజారిటీ సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూగులోత్ శ్రీనివాస్ నాయక్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ యాకూబ్, యువజన కాంగ్రెస్ మండల నేత గంజి ప్రవీణ్ రెడ్డి, మద్దెల యాదగిరి గౌడ్, నాయకులు గట్టు సుధాకర్ గౌడ్, రాగి పెల్లి ఎల్ల గౌడ్, ఆనపురం కిష్టయ్య, యాకూబ్ రెడ్డి, సీతం మహేష్, తరాల సందీప్, గుంటుక రాములు, రాగి పెల్లి యాకయ్య, గణపురం ఉప్పలయ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.,

---

# విద్యుత్ షాక్ కు లో నైదుక్కిటేద్దు మృతి

### బోరున విలపిస్తున్న యజమాని రైతు...



**తొవ్వ,నెల్లికుదురు, నవంబర్ 29**

మండలంలోని బంజర గ్రామానికి చెందిన బోడ వెంకన్న రైతుకిచెందిన దుక్కిటేద్దు మేత మేస్తున్న క్రమంలో చెట్లలోని విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వ్యవసాయంలో భాగమైన ఎద్దు మృతితో రైతు శోక సముద్రంలో మునిగిపోయారు. అనంతరం రైతువెంకన్న మాట్లాడుతూ సంఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. సుమారు 70 వేల విలువగల ఎద్దు మృతి చెందడంతమకు తిరని లోటని విలపించారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు.

---

### సైన్స్ ఫెయిర్ లో విజ్ డమ్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్.





**తొవ్వ స్వాగతం నర్సం పేట, నవంబర్ 29,**

వరంగల్ జిల్లా హంటర్ రోడ్ లోని తాళ్ల పద్మావతి స్కూల్లో జరుగుచున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులు అన్ని విభాగాల్లో పాల్గొనడం జరిగినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, సృజనాత్మక శక్తులను వెలికితీయుటకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఎగ్జిబిట్లను, ప్రదర్శించిన విద్యార్థులను, గైడ్ టీచర్లను జిల్లా కలెక్టర్ సత్య శారద గారు, ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి, డిఈఓ రంగయ్య నాయుడు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ గార్లు మరియు ఇతర సైన్స్ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, గైడ్ టీచర్లు రఘుపతి రెడ్డి, శివరాజ్, కుమారస్వామి, రాజు, చాంద్ పాషా, మధు, హారిక, సుకన్య, రమ్య, అరుణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

---

# కేసీఆర్ త్యాగం చరిత్రలో లో నిలిచిపోతుంది

## ఘనంగా 'కేసీఆర్ దీక్షా దివాస్ డే"

**తొవ్వస్వాగతం , ప్రతినిధి ,నవంబర్ 29:** **మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్**





కేసీఆర్ త్యాగం చరిత్రలో లో నిలిచిపోతుందని , తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయిన స్వరాష్ట్ర సాధన సాధించి ధీరుడుగా నిలిచాడని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు ,శనివారం జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లో "కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై చేపట్టిన "ఆమరణ నిరాహార దీక్ష" రోజును స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యులుగా రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ , జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొని జనగామ జిల్లాలోని ' తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై పోరాడిన ఉద్యమకారులు పాల్గోన్నారు.బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చిత్రాపటానికి క్షీరాభిషేకం చేసి ఉద్యమకారుల పోరాటాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ దేశంలో ఇద్దరే ఇద్దరు గొప్ప ముఖ్యమంత్రులు :1 సీనియర్ ఎన్టీ రామారావు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని కొనియాడారు . కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష తోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందికేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్షకేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం!కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిబీఆర్ఎస్ హయాం లో తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో ఉంచారుకేసీఆర్ హయాంలో రైతులకు రైతు బంధు, రైతు భీమా కేసీఆర్ హయాంలోనే ఆడపడుచులకు కళ్యాణాలక్ష్మి పథకంకేసీఆర్ హయాంలోనే వృద్ధులకు రెండు వేల పెన్షన్లు కేసీఆర్ హయాంలోనే 24 గంటల కరెంట్కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు సాగు త్రాగు నీరు గోస తీర్చిన మహానుభావుడు కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ కృషి చేసారు తాండలను గ్రామ పంచాయతీలగా తీర్చి దిద్దిన గొప్ప వ్యక్తి కేసీఆర్ గారు అని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జనగాం జిల్లాలోని ఆయా, నియోజకవర్గాల, మండలాల, బీఆర్ఎస్ పార్టీ తాజా, మాజీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గోన్నారు.




---

## నామినేషన్ కేంద్రాల వద్ద బారుల తీరిననామినేషన్ వేసే అభ్యర్థులు

### ఎస్సై ఆధ్వర్యంలో నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహణ



తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 29

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్థానిక గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికల్లో భాగంగా మండలంలోని 31 గ్రామపంచాయతీలకు280వార్డు లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలో ఆయా గ్రామాల్లో 9 నామినేషన్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో ఈ నెల 27 నుంచి 29 వరకు నామినేషన్ల స్వీకరణలో భాగంగా రెండు రోజులు మందకోడిగా నామినేషన్లు కొనసాగాయి.శనివారం చివరి రోజు కావడంతో ఇప్పటివరకు నామినేషన్ లు వేయకుండా ఉన్న రాజకీయ పార్టీల అభ్యర్థులు ఒక్కసారిగా నామినేషన్ కేంద్రాల వద్దకు చేరుకోవడంతో ఆయా కేంద్రాల వద్ద కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడడంతో స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు చాకచక్యంగా ముందస్తుగానే నామినేషన్ వేసే అభ్యర్థులతో వచ్చే మద్దతుదారులతో పాటు వారి వాహనాలను నామినేషన్ కేంద్రాలకు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా ఒక్కసారిగా వచ్చిన అభ్యర్థులను క్యూ పద్ధతిలో నామినేషన్ కేంద్రాలకు వెళ్లే విధంగా చొరవ తీసుకున్నారు. కాగా సమయం ముగిసే సమయానికి అభ్యర్థులు ఎక్కువగా రావడంతో నామినేషన్ కేంద్రంలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చారు. ఇచ్చిన వారి నామినేషన్లు మాత్రమే స్వీకరిస్తామని అధికారులు తెలిపారు.

---

# నైనాల బిఆర్ఎస్ అభ్యర్థిణిగా యాసం సంధ్య రమేష్

## సర్పంచ్,10 వార్డ్ సభ్యులకు నామినేషన్లు..



### శ్రీరామగిరి బిఆర్ఎస్ అభ్యర్థి గా 'మద్దెల రమేష్'



**తొవ్వ,నెల్లికుదురు–నవంబర్29**

మండలంలోని నైనాల భారత రాష్ట్ర సమితి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిణిగా బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్ సతీమణి సంధ్య ను పార్టీ ప్రకటించగా శనివారం సర్పంచ్ అభ్యర్థి సంధ్య తోపాటు 10వార్డ్ లకు అభ్యర్థులు వార్డ్ సభ్యులు కోసం నామినేషన్ సమర్పించారు.

వార్డుల వారిగా అభ్యర్థులు...

1వ వార్డ్ ఆకుల యాకయ్య,2..గిరిశెట్టి అరుణ, ఏర్పుల సరిత ,3..శివార్ల ఎలేంద్ర,4..యాసం వెంకటేశ్వర్లు,5..బొడ్డు విజయ్,6..ఆకుల వెంకటేష్,7..ఆకుల జ్యోతి మల్లేష్ యాదవ్,8.. ఏర్పుల శృతి,9..నారాబోయిన రమా,10వార్డ్ అభ్యర్థి గా పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ నామినేషన్ దాఖాలు చేశారు.ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్ గౌడ్,ఆవుల సాయిమల్లు, దండేంపల్లి వెంకట సాయిలు, బత్తిని అజయ్ గౌడ్ తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

శ్రీరామగిరి బి ఆర్ ఎస్ అభ్యర్థి గా మద్దెల రమేష్...

భారత రాష్ట్ర సమితి బలపరిచిన శ్రీరామగిరి సర్పంచ్ అభ్యర్థి గా రమేష్ ను పార్టీ ఏకగ్రీవం చేయగా తన శ్రేణులతో కలసి మునిగలవీడు నామినేషన్ కేంద్రంలో శనివారం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు డోనికేని శ్రీనివాస్,కళాధర్ రాజు మండల మీడియా కన్వీనర్,ఎడ్ల మహేష్ తోపాటు నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

TGTEL/25/A0977

తొవ్వ స్వాగతం

ఆదివారం 30-11-2025

జిల్లా వార్తలు

# లక్షల్లో సర్పంచుల ఏకగ్రీవాలు ...

## సర్పంచ్ పదవికి జోరుగా వేలం పాటలు

డబ్బులు పెట్టి కొన్నవారికి గ్రామా అభివృద్ధి ఏమి చేస్తారు ,,

ముఖ్యమంత్రి సొంతూరు లో కొండరెడ్డి పల్లిలోను ఏకగ్రీవం

ఇంటి, నల్లా బిల్లులూ కడతా ఖమ్మం జిల్లాలో రూ.కోటితో ఓ అభ్యర్థి మేనిఫెస్టో విడుదల

వేలంపాట, బెదిరింపులతో 'ఏకగ్రీవం' చెల్లదు!

గొర్లఖాన్ దొడ్డిలో 53 లక్షలు.. చింతలకుంటలో 38.5 లక్షలు , పండుగలు బొడ్రాయి పండుగలకు విరాళం

ఫిర్యాదులు వాస్తవమైతే ఆయా గ్రామాలు ఎన్నికలు రద్దే








**తొవ్వ స్వాగతంప్రతినిధి , నవంబర్ 29:**

ఊర్లో జనులందరి మాటకన్న సర్పంచ్ అనే మాటే పవర్ ఎక్కువ ! అందుకే ప్రతి గ్రామంలోను ఒకసారి అయిన సర్పంచ్ పదవి చెప్పట్టాలని ఆ హెూదాతో గ్రామంలో చక్రం తిప్పాలని అవసరమైతే పొలాలు ఇండ్లు ఆస్తులు అమ్మి ఎన్నికలో నిలబడతారు . అలాంటి పదవి ఎటువంటి ఎన్నికలో నిలుచోకుండా ఓటరును ప్రసన్నం చేసుకోకుండా డైరెక్ట్ ఓటర్లను కొనేసి పద్ధతి తెలంగాణ సర్పంచు ఎన్నికలో తెరలేపింది ఇక ఏకంగా ముఖ్యమంత్రి సొంతూరులో60 లక్షలు పలికిన పదవి తన స్నేహితుడు దళిత సామాజికవర్గానికి అందించారు , పోటీ లేకుండా సర్పంచ్ గా ఎన్నికయ్యేందుకు అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా పావులు కదుపుతున్నారు. ఇందుకు ఎంతడబ్బైనా వెచ్చించేం దుకు సిద్ధం అంటున్నారు...అటు గ్రామ పెద్దలు కూడా.. ఎన్నికల్లో అభ్యర్థులు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసే బదులు.. ఆ డబ్బునే ఏకగ్రీవం కోసం వెచ్చిస్తే ఊర్లో అభివృద్ధి పనులకు వినియోగించవచ్చని ప్రతిపాదిస్తూ జోరుగా చర్చలు జరుపుతున్నారు. ఫలితంగా ఏకగ్రీవాల కోసం నువ్వానేనా అన్నట్టుగా వేలంపాటలు సాగుతున్నాయి. గద్వాల జిల్లా రూరల్ మండలం కొండ పల్లి గ్రామంలో



ఎవరైనా ఆలయ అభివృద్ధికి డబ్బులిస్తే వారే ఏకగ్రీ వంగా సర్పంచ్ కావొచ్చునని ప్రకటించడంతో ఓ సీడ్ ఆర్గనైజర్ సై అన్నారు. ఆలయ అభివృద్ధికి రూ. 60 లక్షలు ఇస్తానని ఆయన ప్రకటిం చినట్లు తెలుస్తోంది. అయితే తాను తప్ప మరెవ్వరూ నామినేషన్ వేయ కపోతేనే తాను ఆ డబ్బిస్తానని ఆయన షరతు పెట్టారు. ఇక కేటీదొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో ఓ నాయకుడు రూ.38.5 లక్షలు గొర్లఖాన్ దొడ్డిలో సర్పంచ్ పదవి రూ.53 లక్షలు పలికింది. అయితే ఈ వేలం పాట



పాడిన వ్యక్తికి కుటుంబసభ్యుల నుంచి అభ్యంతరం రావడంతో ప్రస్తుతం వారిని గ్రామపెద్దలు ఒప్పించే పనిలో పడినట్లు తెలు స్తోంది. ఇదే మండలంలోని అంతపల్లి గ్రామంలో ఓ నాయకుడు రూ. 23 లక్షలకు వేలం పాట పాడారు ఇక ఖమ్మం జిల్లాలో ఇంటి, నల్లా బిల్లులూ కడతా రూ అంటూ .కోటితో ఓ అభ్యర్థి మేనిఫెస్టో విడుదలచేశారు గ్రామా ప్రజలు పంచాయతీకి బకాయిలుడంతో ఆయన్నేసర్పంచ్ గా ఎన్నుకొనేందుకు గ్రామ స్థులు ఓకే చెప్పారు ఇలా కొనసాగితే గ్రామా పంచాయతీ ఎన్నికల పై ఎదురుచూసిన అన్ని ప్రజలు నాయకుల అండదండల నేతలు ఇలా అయితే ఎలా అంటు వాపోతున్నారు ప్రచార సామాగ్రి ప్రింట్ మొదలుకొని బెల్ట్ షాపుల క్లిక్కులులేకుండా పోతున్నాయి .

ప్రజాస్వామ్యానికి విఘాతమా ?

గ్రామ పంచాయతీల ఏకగ్రీవం పై ఎన్నికల సంఘం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఏకగ్రీవ ఎన్నికల వల్ల కులం,డబ్బు ప్రాతిపదికన కేవలం పెత్తందారులకు,ధనవంతులకు మాత్రమే రాజకీయ అవకాశం ఉంటుందని అన్నారు.లక్షలు,కోట్లు ఖర్చు పెట్టి ఏకగ్రీవాలు చేసుకున్న అభ్యర్థులు గ్రామ అభివృద్ధికి ఏం కృషి చేస్తారనిప్రజా సంఘాలు ప్రశ్నించారు. ఏకగ్రీవ ఎన్నికల ద్వారా ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు వేసే హక్కును,ఎన్నికలలో పోటీ చేసే హక్కు, నచ్చిన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక స్వపరిపాలన ప్రధాన ఉద్దేశం ప్రజలు చైతన్యవంతమై రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనేలా చేయడమే అని అన్నారు.ఏకగ్రీవాల పేరుతో ప్రజలకు ప్రజాస్వామ్యానికి దూరం చేసి , ప్రజాస్వామ్య వ్యవస్థనే అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కోట్లు ఖర్చుపెట్టిన అభ్యర్థులు స్థానిక సమస్యలపై కృషి చేయకపోగా అవినీతికి పాల్పడే అవకాశం ఉందని అన్నారు. అభ్యర్థులపై %×ు,జుణ% వంటి చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థల చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## సర్పంచ్ బరిలో నిలిచిన ఉన్నత విద్యావంతురాలు..

### జనరల్ మహిళ స్థానంలో ఎస్సి అభ్యర్థిణి సై...

## రావిరాల సర్పంచ్ అభ్యర్థిణిగా ప్రశాంతి

### తన మామ 'కడారి' చేసిన అభివృద్దే నన్ను గెలిపిస్తాయి

-సర్పంచ్ అభ్యర్థి కడారి ప్రశాంతి



తొవ్వ,నెల్లికుదురు నవంబర్ 29

తన మామ మాజీ సర్పంచ్ కడారి ఐలయ్య గతంలో గ్రామానికి చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తాయని మండలంలోని రావిరాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిణి కడారి ప్రశాంతి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.శనివారం పార్వతమ్మ గూడెం నామినేషన్ కేంద్రంలో గ్రామస్తులు,అభిమానులతో కలసి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.రావిరాల సర్పంచ్ స్థానం జనరల్ మహిళ కు కేటాయించగా ఎస్సి మహిళ ఐనా ప్రశాంతి పోటీకి సై అంటున్నారు.ప్రశాంతి ఇటీవల కాలంలో ఎంటెక్ పూర్తి చేశారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ.. ఉన్నత ఆలోచనలతో ఉన్నత విద్యాభ్యసించిన వ్యక్తిగా గ్రామ అభివృద్దె లక్ష్యంగా గ్రామస్తులకు సేవకురాలుగా పనిచేస్తానని అన్నారు.తన మామ గతంలో సర్పంచ్ గా చేసిన హయాంలో ప్రజల సంపూర్ణ సహకారంతో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేశారని, సర్పంచ్ గా కాకుండా సేవకుడిగా ఐలయ్య చేసిన సేవలు ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు

## పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి.



**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్.**


బయ్యారం,తోవ్వ,నవంబర్ 29

బయ్యారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో శనివారం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భానోత్ హరిప్రియ నాయక్ పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి,సంక్షేమాన్ని మరిచిపోయిందని ప్రజలకు వివరించాలన్నారు.పార్టీ బలోపేతం కోసం మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ మద్దతుదారుల గెలిపే లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, సత్యనారాయణ,వీరభద్రం,దేవజీ, కల్పనా సునీల్ నాయక్,వీరన్న, సంపత్ యాదవ్, కీర్తి ఉదయ్,శోభన్, శ్రీకాంత్, లెనిన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం

### గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా ఆశీర్వదించండి

### సర్పంచ్ పోటీలో కందిమల్ల గోపాల్ రెడ్డి



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 29**

రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామ సర్పంచ్ స్థానానికి కందిమల్ల గోపాల్ రెడ్డి బరిలో దిగారు. గోపాల్ రెడ్డి కి గ్రామంలోని సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అన్నీ తెలుసు అంటున్నారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని అయన అన్నారు. గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ, పారదర్శక పాలనతో నీర్నెముల గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. విద్య, వైద్యం,తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల దిశగా కృషి చేస్తానని అయన పేర్కొన్నారు. పార్టీలకతీతంగా, కుల మతాలకతీతంగా గ్రామ ప్రజల మద్దతు లభిస్తే గ్రామ అభివృద్ధికి నూతన శకం ప్రారంభమవుతుందని కందిమళ్ళ గోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు

## దీక్షా దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**యాదాద్రి జిల్లాబీ రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 29**



రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు .కెసిఆర్ సచ్చుడు తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో కెసిఆర్ గారు తలపెట్టిన దీక్షా దివాస్ కార్యక్రమం సందర్భంగా పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం చేశారు. అలాగే ఆసుపత్రిలో పేషెంట్లకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపిటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,బద్దుల రమేష్ ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బాలగోని నరసింహ, మిర్యాల మల్లేష్, బొడ్డు అల్లయ, దుండగుల సమ్మయ్య, జాల అమరేందర్ రెడ్డి ,గోదాస్ ప్రవీణ్ ,బొలుగుల కృష్ణ, వంగాల యాదయ్య, నల్ల సైదులు, బాసాని రాజు, గట్టు శేఖర్, పెద్దగోని రాజు, వంగాల సాయి తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ ఎన్నికల చిత్రాలు






Published and printed by; MUKESH VEERANTI.TGTEL/ 25/A0977.Cell no ;9398236146.7075529993. gmail.Thovvanews@gmail.com
Head office:THOVVA NEWS. #5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.
FIRZADHIGUDA,MEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం


## తెలంగాణ సర్పంచ్ సమరం గ్రామీణ రాజకీయాల దిశ మార్చే నిర్ణయాత్మక పోరు

- గ్రామీణ శక్తిసామర్థ్యాల అసలు పరీక్ష ప్రారంభం
- పార్టీల ప్రతిష్ట, ఓటు బ్యాంకుల పునర్వ్యవస్థీకరణ వేడెక్కింపు
- జిల్లాల వారీగా మారే ప్రభావ ఎవరిది నిజమైన పట్టు



**తొవ్వ ప్రత్యేకం**

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల రాజకీయ వేడి మరింతగా ఎగిసిపడుతోంది. గ్రామస్థాయి నుండి జిల్లా కేంద్రాల దాకా ఎక్కడ చూసినా రాజకీయం దూసుకెళ్తున్న తీరు స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామపాలనలో కీలకమైన ఈ ఎన్నికలు కేవలం స్థానిక నాయకుల ఎదుగుదలకు మాత్రమే కాదు, ప్రధాన పార్టీల భవిష్యత్ దిశను కూడా నిర్ణయించబోతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. పదేళ్లలో ఎన్నడూ లేనంతగా గ్రామాల్లో చైతన్యం, చర్చ, చురుకుదనం పెరిగిన ఈ సమయంలో సర్పంచ్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త పరిమాణం సృష్టించనున్నాయి.రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన ప్రత్యర్థులైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు పార్టీలూ గ్రామాల్లో పట్టు సాధించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. బీఆర్ఎస్ గత దశాబ్దమంతా గ్రామపాలనలో నెలకొల్పిన నెట్‌వర్క్‌పై ఆధారపడుతుండగా, కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున పరిపాలన ప్రయోజనాలు, హామీల అమలు, అధికార వ్యవస్థ మద్దతును వినియోగించడానికి సన్నద్ధమవుతోంది. ఇదే సమయంలో బీజేపీ కేంద్ర మద్దతు, అభివృద్ధి కార్డులు, సంక్షేమ సరళతను గ్రామస్థాయిలో ప్రచార ఆయుధాలుగా మార్చడానికి యత్నిస్తోంది. ఈ మూడు శక్తుల మధ్య జరిగే పోరు గ్రామాల్లో కొత్త రాజకీయ సమీకరణాలను తెచ్చే అవకాశం ఉంది.ఈ ఎన్నికల ప్రత్యేకత ఏంటంటే, ఇప్పటి వరకు స్థిరంగా ఉన్న అనేక కోర్ ఓటు బ్యాంకులు అనూహ్యంగా కదులుతున్నాయని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయి. ఒకప్పుడు ఒకే పార్టీకి కట్టుబడి ఉన్న కుటుంబాలు, వర్గాలు, సంఘాలు ఇప్పుడు అభ్యర్థుల వ్యక్తిగత విశ్వసనీయత, గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర, స్థానిక సమస్యల పరిష్కారానికి వీరు చూపే ఆసక్తి ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. దీంతో పార్టీలకు ఇది మరింత కఠిన పరీక్షగా మారింది. హామీలు, నిధుల వినియోగం, గ్రామ పంచాయతీ పనితీరు వంటి అంశాలు ఎన్నికల పోరాటాన్ని కొత్త కోణంలోకి తీసుకెళ్తున్నాయి.జిల్లాల వారీగా ఈ ఎన్నికల ప్రభావం భారీగా మారుతోంది. పల్లెబస్తీల్లో ఇంకా బీఆర్ఎస్ పట్టు బలంగానే కనిపిస్తుండగా, కొండచరియల ప్రాంతాలు, పట్టణ పక్క గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభావం పెరుగుతున్నట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మిగతా అనేక జిల్లాల్లో బీజేపీ కొత్తగా అడుగుపెడుతోంది. మొత్తం మీద చూస్తే ఈ సర్పంచ్ ఎన్నికలు ఏ పార్టీకి అయినా చిన్న పోరు కాదు, భవిష్యత్ అసెంబ్లీ, పార్లమెంటరీ సమీకరణాలకే దారిని వేయగల పెద్ద రాజకీయ సంకేతం. ఈ పోరులో గెలిచే పార్టీ గ్రామీణ తెలంగాణలో తన పట్టు మరింత బలపరచుకోనుంది.



## భూపాల్ నాయక్ ఆశీర్వాదంతో మీ సేవకుడిగా కొనసాగుతా..!

### గెలిపిస్తే అభివృద్ధి చేస్తా... హామీలు నెరవేర్చకపోతే స్వయంగా దిగిపోతా"

### గ్రామ అభివృద్ధికి ఐదు హామీలతో సమరానికి స్వతంత్ర అభ్యర్థి గణేష్.




**తొవ్వ, నర్సింహులపేట,నవంబర్ 29,**

గ్రామ అభివృద్ధే లక్ష్యంగా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి చెలిమిల్ల గణేష్ ప్రజల ముందుకు వచ్చారు. ప్రజలు అవకాశం ఇస్తే ఏడాదిలోపే అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని, చేయలేకపోతే స్వయంగా రాజీనామా చేస్తానని ఆయన నర్సింహులపేట పంచాయతీ ప్రజలకు హామీ ఇచ్చారు.గణేష్ ప్రకటించిన ప్రధాన హామీలలో విద్యార్థుల కోసం శాశ్వత గ్రంథాలయం ఏర్పాటు కీలకం. గ్రామంలోని పాఠశాల%-% పోటీ పరీక్షలకు ప్రీపేర్ అయ్యే అభ్యర్థులకు ప్రశాంత వాతావరణంలో చదివేలా ఆధునిక లైబ్రరీను ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు.అలాగే నిరుపేదల ఆత్మ గౌరవం కాపాడేలా గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్మశాన వాటిక అభివృద్ధితో పాటు ఆధునిక అంతిమ యాత్ర రథం అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు చేరడమే లక్ష్యంగా ఉచిత తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు కూడా గణేష్ హామీల్లో ఒకటి.అత్యవసర సమయంలో జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన ఇబ్బంది లేకుండా, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం,అవసరమైన వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.గ్రామం లోని యువత ఆరోగ్యకర జీవనానికి దోహదం చేసేలా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్థానని,అభిరుచికి తగ్గ క్రీడల్లో ప్రోత్సహించేందుకు క్రీడా నిపుణులచే శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయిస్తానని నిర్ణయించుకున్నారు. చెడు వ్యసనాలకు దూరంగా యువత ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు."గెలిపిస్తే అభివృద్ధి చేస్తా... హామీలు నెరవేర్చకపోతే స్వయంగా దిగిపోతా" అంటూ గణేష్ ప్రజల మద్దతు కోరారు. స్వతంత్రంగా, నిజాయితీగా ప్రజాసేవ చేయడం ఒక్కటే తన ధ్యేయమని, గ్రామ అభివృద్ధి కోసం తమను గెలిపించాలని ఆయన కోరారు.



## గవర్నర్ చేతులమీదుగా భూపాల్ నాయక్ కు పురస్కారం




**తొవ్వ ,స్వాగతం , నవంబర్ 29:**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్న భారత్ గౌరవ్ సంస్థ వారు కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ కు పురస్కారం అందజేసి అభినందించారు.. ఈ..కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తోపాటు చిన్నజీయర్ స్వామి, ప్రముఖ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, అంజన్ కుమార్ ఐపిఎస్ తదితరులు పాల్గొన్నారు..

## మహబూబాబాద్ లో ఘనంగా దీక్ష దివస్'

### పాల్గొన్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి ,మాజీ మంత్రి , ప్రజా ప్రతినిధులు



**తొవ్వ స్వాగతం , నవంబర్ 29:**

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నవంబర్ 29న మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన 11 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి, ఇది తెలంగాణ రాష్ట్ర సాధనకు దారితీసిన ఒక ముఖ్యమైన ఘట్టంఅని జిల్లా పార్టీ అధ్యక్షురాలు కవిత అన్నారు . కేసీఆర్ త్యాగం చరిత్రలో నిలిచిపోయిందని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రవీందర్ రావు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ ఎంపీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు కవిత , మాజీ ఎమ్మెల్యే లు రెడ్యా నాయక్ , శంకర్ నాయక్ . మాజీ జడ్పి చైర్మన్ భిందు సీనియర్ నాయకులు మర్నేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## - బాలాజీ నగర్ తండా పంచాయతీ కాంగ్రెస్‌కు ఏకగ్రీవ విజయం..

తొవ్వ ,పాలకుర్తి , నవంబర్ 23:

పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. బాలాజీ నగర్ తండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మోహన్ లాల్ ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు చేయడంతో, ఆయన పదవి ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీకే దక్కింది. దీంతో స్థానికంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది..ఏకగ్రీవ విజయం అనంతరం అభ్యర్థి మోహన్ లాల్ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ ని అభినందించి , గ్రామ అభివృద్ధికి కట్టుబడి ప్రజలు విశ్వసించిన బాధ్యతను మోహన్ లాల్ నెరవేరుస్తారని నమ్మకం వ్యక్తం చేశారు..



## నర్సింహులపేట గ్రామంలో ఎన్నికల సందడి:

### ముత్యాలమ్మ తల్లి దేవాలయ దర్శనంతో ప్రచారం షురూ ....



**తొవ్వ, నర్సింహులపేట, నవంబర్. 29**

నర్సింహులపేట గ్రామంలో స్థానిక ఎన్నికల సందడి ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా పెద్దమాముల యాకయ్య శనివారం ఉదయం ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల ఆశీస్సులు పొందారు. దర్శనం అనంతరం అభ్యర్థి తన బృందంతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.ప్రజల సమస్యలు, గ్రామాభివృద్ధికి తీసుకునే చర్యల గురించి అభ్యర్థి వివరించగా, పలువురు గ్రామస్తులు తమ అభిప్రాయాలను, స్థానిక సమస్యలను తెలియజేశారు. గ్రామంలోని యువత, మహిళలు, వృద్ధులు ప్రచారంలో భాగస్వామ్యం అవుతున్నారు.

## చంటి బిడ్డలతో వచ్చి నామినేషన్..

### సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన తోటికోడళ్లు



తొవ్వ,నెల్లికుదురు,-నవంబర్ 29

మండలంలోని రావిరాల సర్పంచ్ స్థానం జనరల్ మహిళ కు కేటాయించగా శనివారం రోజు మాత్రమే నామినేషన్ కు చివరి రోజు కావడంతో అభ్యర్థులంతా నామినేషన్ కేంద్రాల వద్ద హడావుడి చేశారు.గ్రామానికి చెందిన కత్తుల ఉమారాణి ఆమె తోటి కోడలు కళ్యాణి ఇద్దరు వారి చంటి బిడ్డలతో కలసి వచ్చి నామినేషన్ సమర్పించారు.ఇద్దరు కూడా కాంగ్రెస్ పార్టీ ఆశవహులే.పార్టీ అధిష్టానం ఎవ్వరికి అవకాశం ఇచ్చిన బరిలో ఉంటామని అన్నారు.గ్రామంలో బలమైన సామజిక వర్గం (యాదవ)కావడం వారికీ కలసి వచ్చే అవకాశం.వీరితో పాటు భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థిని అరే రాధ ఐల్లయ్య కూడా ఉన్నారు.

## నేడు మావోయిస్టుల బంద్..ఏజెన్సీలో హై అలర్ట్..




**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి నవంబర్ 29 :-**

ఈ నెల 18, 19 తేదీల్లో మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్లలలో హిడ్మాతో పాటు మృతి చెందిన పలువురు మావోయిస్టులు..నెల 30న బంద్ కు పిలుపు ఇచ్చిన మావోయిస్టులు..దీంతో అప్రమత్తమైన పోలీసు శాఖ.. ప్రజాప్రతినిధులు, ఉన్నతస్థాయి అధికారులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించవద్దని సూచన...ఏజెన్సీలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు... మావోయిస్టుల బంద్ నేపథ్యంలో భద్రాచలం, పాడేరు, గుత్తేడు, వై. రామవరం తదితర లోతట్టు ప్రాంతాలకు నిలిచిపోనున్న ఆర్టీసీ బస్ సేవలు.. కొత్తవారిపై నిఘా పెంచిన పోలీస్ సిబ్బంది